ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 10 ఆగస్టు 2026 | సంపుటి: 22 | సంచిక: 313 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## మెడికో ప్రియాంక కన్నుమూత

**రాజమండ్రి రోడ్డు ప్రమాద బాధితురాలు, సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం**

**మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు**

**ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్**



రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచింది.

- హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)

2



## ప్రియాంక కుటుంబానికి న్యాయం చేస్తాం

**నిందితులను అరెస్ట్ చేశాం..**

**హోంమంత్రి అనిత**




2

## నగరంలో 40 లక్షల ఓట్లు గల్లంతు?

### ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

**హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య**

**సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా**

**సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు**

**సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం**

**ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా**

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. నేటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)

## విద్యార్థుల నిరసన!

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు

### సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్

**దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు**

**నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి**


**ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా**

**డిమాండ్ నెరవేరకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని విద్యార్థుల హెచ్చరిక**



హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)




వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం

## బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్

### కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!




**ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్**

**పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదన**

**వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు**

2

## మమత బెనర్జీ వాహనంపై రాళ్లు, బురదతో దాడి

పోలీసుల ఎదురుగానే దాడి జరిగిందని బంగాల్ మాజీ సీఎం ఆగ్రహం

2



## అమరవీరుల కుటుంబాల కోసం టీజీ–వీర్

### ప్రత్యేక పోర్టల్.. ప్రారంభించిన డీజీపీ

2

రాష్ట్రంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల కోసం టీజీ– వీర్ అనే యాప్ ను వరంగల్‌లో ప్రారంభించామని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కాజీపేట ఎన్ఐటీలో ఆదివారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులతో సమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడారు.

- హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)



## కేసీఆర్ కంటతడి

### పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

### రూ.2.25 కోట్ల చెక్కు అందజేత

2



దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. నల్లబెల్లిలో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి హాజరైన కేసీఆర్.. పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్ది కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన కేసీఆర్.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున పెద్ది కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును అందించారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదిన కార్యక్రమం సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని ఆయన స్వగృహానికి కేసీఆర్ వెళ్లారు. పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

- వరంగల్, ఆగస్టు 9 (నినాదం)



2

## బోనాల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

### బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

బోనాల ఉత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పై తీవ్రవిమర్శలు చేశారు. హిందూ సమాజం, సనాతన ధర్మం విషయంలో ఆ రెండు పార్టీలు సంతుష్టీకరణ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ మాత్రం సంతుష్టీకరణ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు.

- హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)

## హైదరాబాద్‌లో బోనాల సందడి



ఆషాఢమాసం బోనాల జాతరలో ఆదివారం ప్రధాన ఘట్టానికి అంకురార్పణ జరిగింది. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళికి భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. నగరంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

2

- హైదరాబాద్, ఆగస్టు 9 (నినాదం)

## ఇజ్రాయెల్‌లో మిలిటరీ సెలవులు రద్దు

**ఇరాన్‌పై దాడుల కోసమేనా...?**



2

ఇజ్రాయెల్ లో సైనికులను ఉన్న అన్ని సెలవులను ఆ దేశ ఆర్మీ రద్దు చేసినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే సెలవుల్లో ఉన్న వారు వెంటనే తిరిగి సైన్యంలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది.

- న్యూఢిల్లీ (నినాదం)

## తిరుమలలో భారీ రద్దీ

**వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి బయటకు చేరిన క్యూలైన్లు**



2

**గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఆక్టోపస్ భవనం వరకు బారులు**

**సర్వదర్శనానికి 20 నుంచి 24 గంటల నిరీక్షణ**

**ఒక్కరోజే రూ.4.13 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం**



## జాతీయ జెండాతో పాటు మీ అజెండా ఉండాలి

### అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు**

**జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా**

**అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్**

**ముర్ము స్ఫూర్తితో ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతకు ఉద్బోధ**

2



## హైదరాబాద్‌లో బోనాల సందడి

శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుదరువులతో దద్దరిల్లుతున్నాయి. పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి, అక్కన్న మాదన్న ఆలయం, మీరాలం మండి మహంకాళి, బేలా ముత్యాలమ్మ, ఉప్పుగూడ మహంకాళి ఆలయాలతో పాటు అన్ని దేవాలయాల్లో అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రాత్రి 8 గంటలకు శాంతి కల్యాణం జరుపనున్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోల్కొండలో 8వ బోనం పూజ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

## మెడికో ప్రియాంక కన్నుమూత

ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్య మాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు.

అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్బందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

### ప్రియాంక కుటుంబానికి న్యాయం చేస్తాం

వైద్య విద్యార్థిని ప్రియాంకను కారుతో ఢీకొట్టిన ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీతో ఆమె ఫోన్‌లో మాట్లాడి దర్యాప్తు పురోగతి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం మంత్రి అనిత.. బాధితురాలు ప్రియాంక తండ్రి వెంకటేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించారని, నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తును వేగవంతం చేసి, చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రియాంక కుటుంబానికి న్యాయం జరిగేలా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని హోంమంత్రి పునరుద్ఘాటించారు.

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు

నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

## తిరుమలలో భారీ రద్దీ

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు. ఆగస్టు 8 మొత్తం 87,658 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 40,606 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.13 కోట్లుగా నమోదైంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు 4.15 లక్షల లడ్డూలను విక్రయించగా, 3.09 లక్షల మందికి అన్నప్రసాదం అందించారు. వారాంతం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగినట్లు తెలుస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అధికారులు తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ రద్దీ నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది.

## ఇజ్రాయెల్‌లో మిలిటరీ సెలవులు రద్దు

ఇజ్రాయెల్ లో సైనికులను ఉన్న అన్ని సెలవులను ఆ దేశ ఆర్మీ రద్దు చేసినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే సెలవుల్లో ఉన్న వారు వెంటనే తిరిగి సైన్యంలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇజ్రాయెల్ మళ్లీ ఇరాన్‌పై కొత్త దాడులు ప్రారంభించనుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇరాన్‌పై మొదటిసారి దాడులు చేపట్టడానికి కొన్ని గంటల ముందు కూడా ఆ దేశం సైనికులకు ఇటువంటి ప్రకటనే చేసింది. దీంతో ఇప్పుడు కూడా పెద్ద స్థాయిలో దాడులు చేపట్టడానికి ఆ దేశ సైన్యం సిద్ధమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యుద్ధం కారణంగా గగనతల రక్షణ వ్యవస్థల కొరత ఏర్పడుతుండడంతో.. దాడులను ఆపివేయాలని అమెరికా భావిస్తోంది. అయితే నెతన్యాహు మాత్రం యుద్ధం కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. అమెరికా సాయం లేకుండా సొంతంగా టెహ్రాన్‌పై విరుచుకుపడడానికి సైన్యం సన్నాహాలు కూడా ప్రారంభించినట్లు తెలిపాయి. ఇరాన్‌లోని కీలక నేతలు, ఐఆర్‌జీసీ అధికారులే లక్ష్యంగా దాడులు చేయడానికి ఇప్పటికే నెతన్యాహు సైనికాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ట్రంప్ శాంతి ప్రణాళికలను వ్యతిరేకించిన నెతన్యాహు..**

ఇరాన్‌తో యుద్ధం ముగింపు, గాజాలో దాడుల నిలుపుదల కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్రణాళికను నెతన్యాహు వ్యతిరేకించారు. గాజా విషయంలో అగ్రరాజ్య ప్రతిపాదనలను అంగీకరించబోమని.. హమాస్ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టేంతవరకు వెనక్కి తగ్గబోమని ప్రకటించారు

**దాడులు చేస్తే.. ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్**

ఇజ్రాయెల్ మరోసారి తమపై దాడి చేస్తే.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడతామని ఇరాన్ శనివారం హెచ్చరించింది. టెల్ అవీవ్‌లోని చమురు రిఫైనరీలు, కీలక కార్యాలయాలను లక్ష్యం చేసుకుంటామని పేర్కొంది. వ్యూహాత్మక హర్మూజ్ ప్రాంతం నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని అమెరికాకు సూచించింది.

# బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్

## కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

**న్యూఢిల్లీ, (నినాదం)**

భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి.

2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం సుమారు 629 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఖరారు చేయగా, ఇండోనేషియా కూడా 200 నుంచి 300 మిలియన్ డాలర్ల మధ్య విలువైన ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. యూరప్, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాకు చెందిన డజనుకు పైగా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి.




**ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన ప్రతిష్ఠ**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భారత వాయుసేన విమానాలు అంతర్జాతీయ సరిహద్దు దాటకుండానే సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులను పాక్ సైనిక స్థావరాలపై ప్రయోగించాయి. ఈ దాడుల కచ్చితత్వం, తీవ్రత పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా, పాకిస్థాన్ మోహరించిన చైనా నిర్మిత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించడం ఒక కీలక పరిణామం. ఈ క్షిపణి దాడుల ధాటికి తట్టుకోలేకే పాకిస్థాన్ వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చిందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామమే బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని పెంచింది.

**పెరిగిన ఉత్పత్తి.. భవిష్యత్ ప్రణాళికలు**

పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని భారత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. హైదరాబాద్, నాగ్‌పూర్, పిలానీలతో పాటు ఇటీవల లక్నోలో కొత్తగా ప్రారంభించిన ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి మొదలైంది. ప్రస్తుతం ఈ నాలుగు కేంద్రాల్లో నెలకు కనీసం నాలుగు క్షిపణులను తయారు చేసే సామర్థ్యం ఉండగా, దీనిని మరింత విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత నావికా దళంలోని ప్రతి ప్రధాన యుద్ధనౌక, వాయుసేనలోని ప్రతి ఫైటర్ జెట్‌ను బ్రహ్మోస్‌తో సన్నద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**బ్రహ్మోస్ ప్రస్థానం**

బ్రహ్మోస్ ప్రాజెక్టుకు 1997లో అంకురార్పణ జరిగింది. అప్పటి డీఆర్‌డీఓ చీఫ్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలోని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భూమికి సమీపంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి లోటును గుర్తించారు. ఈ క్రమంలోనే రష్యాతో కలిసి బ్రహ్మోస్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా సంయుక్త భాగస్వామ్యంతో 'బ్రహ్మోస్ ఏరోస్పేస్' ఏర్పడింది. తొలినాళ్లలో 'పీజే-10' అనే కోడ్‌నేమ్‌తో అత్యంత రహస్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. మరోవైపు, బ్రహ్మోస్‌లో కొత్త వేరియంట్ల అభివృద్ధిపై కూడా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. నీటి అడుగున ప్రయోగించే సామర్థ్యమున్న వెర్షన్, తేలికైన మినీ వేరియంట్‌ను రూపొందించే పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో బ్రహ్మోస్‌ను తయారు చేసి, తేజస్, ఎల్‌సీఏ ఎంకే 2 వంటి దేశీయ యుద్ధ విమానాలకు అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# బోనాల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

బోనాల ఉత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పై తీవ్రవిమర్శలు చేశారు. హిందూ సమాజం, సనాతన ధర్మం విషయంలో ఆ రెండు పార్టీలు సంతుష్టీకరణ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ మాత్రం సంతుష్టీకరణ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం ఉత్సవాల నిర్వహణకు తగినన్ని నిధులు కేటాయించడం లేదని బండి సంజయ్ విమర్శించారు. హైదరాబాద్‌లో వేలాది ఆలయాలు ఉన్నప్పటికీ బోనాల ఉత్సవాలకు కేటాయిస్తున్న నిధుల పై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఇతర పండుగలకు కేటాయించే నిధులతో పోల్చితే బోనాలకు ఎందుకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రశ్నించారు.

**చరిత్రను వాస్తవ కోణంలో బోధించాలి..**

తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో ఎందుకు చేర్చలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. చరిత్రను వాస్తవ కోణంలో భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. టిప్పుసుల్తాన్ అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఖరి పై విమర్శలు చేశారు. అయోధ్య రామమందిర నిర్మాణాన్ని కాంగ్రెస్ నేతలు వ్యతిరేకించడం పై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. హిందూ సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రశ్నిస్తే వాటికి మతం రంగు పులమడం సరికాదని అన్నారు. ఆలయాల పరిరక్షణ, గోరక్షణ, హిందువుల భద్రత వంటి అంశాలపై తాను నిరంతరం మాట్లాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**'బోనాలకు ఎన్నికలకు సంబంధం లేదు'..**

తాను ప్రతి ఏడాది బోనాల ఉత్సవాల్లో పాల్గొంటున్నానని, బోనాలకు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ స్వచ్ఛంద సంస్థ కాదని, ప్రజా సమస్యలపై పోరాడే రాజకీయ పార్టీ అని అన్నారు. హిందూ సమాజం మరింత చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు.

**నిరుద్యోగం, ఉద్యోగాలపై ప్రభుత్వాన్ని నిలదీత..**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని బండి సంజయ్ ఆరోపించారు. హైడ్రాలో కేవలం 150 పోస్టుల భర్తీకి నిర్వహించిన ఫిజికల్ టెస్ట్‌కు సరూర్‌నగర్ స్టేడియం యువతతో నిండిపోవడం పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాలు భర్తీ చేసే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామన్న హామీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రోజ్‌గార్ మేళాల ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టిందని పేర్కొన్నారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆందోళన..**

ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బండి సంజయ్ అన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు.

**ఎన్నికల హామీల అమలు పై ప్రశ్నలు..**

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వృద్ధాప్య పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. అర్హులైన వృద్ధుల నుంచి పింఛన్ దరఖాస్తులు ఎందుకు స్వీకరించడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రశ్నిస్తే వాటికి మతం రంగు పులమడం సరికాదని బండి సంజయ్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నగరంలో 40 లక్షల ఓట్లు గల్లంతు?

వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

## జాతీయ జెండాతో పాటు మీ అజెండా ఉండాలి

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

**ప్రతి వ్యక్తి ఒక శక్తి.. ద్రౌపది ముర్ము ఆదర్శం**

సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

"సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. 'నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?' అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది.." అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు 'అనే నేను' పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్..**
**అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ**

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. "అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి" అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.



## కేసీఆర్ కంటతడి

పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చారు. ఆ కుటుంబం కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని.. ఎలాంటి అవసరం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తు, చదువులు, కుటుంబ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈ మేరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు రూ.2.25 కోట్ల చెక్కును అందజేశారు. ఇందులో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున ఇవ్వనున్నారు.

## మమత బెనర్జీ వాహనంపై రాళ్లు, బురదతో దాడి

బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆదివారం చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర 24 పరగణా జిల్లాలో ఆమె కారుపై నిరసనకారులు రాళ్లు, బురద విసరడంతోపాటు, చోర్ (దొంగ), దొంగల రాణి అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనపై మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

టీఎంసీకి చెందిన కార్యకర్త బిర్జు కియోట్. ఆయన కాంచరపారా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెనీ శర్మ భర్త. దోపిడీ సహా పలు ఆరోపణలపై ఆయనను హాలిసహర్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఆయనను కోర్టులో హాజరుపరచగా, ఐదు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించారు. అయితే ఆయన కస్టడీలో ఉండగానే, అనారోగ్యానికి గురై చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. అయితే లాకప్‌లో తన భర్తను తీవ్రంగా కొట్టారని, పోలీసుల దాడి కారణంగానే అయన మరణించారని భార్య జెనీ శర్మ ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మృతుడి కుటుంబాన్ని పరామర్శించడానికి మమత వెళ్లారు. అయితే బిజ్‌పూర్ వద్ద నిరసనకారులు ఆమె కారును చుట్టుముట్టారు. ఆ సమయంలో కారులో మమతతో పాటు లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా ఉన్నారు. అయితే నిరసనకారులు శాంతియుతంగా ఉన్న ఆ ప్రాంతంలో అశాంతిని సృష్టించేందుకే మమత వచ్చారని ఆరోపించారు. ఆమెకు వ్యతిరేకంగా దొంగ, దొంగల రాణి అంటూ నినాదాలు చేశారు. దీనితో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ సువేందు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పోలీసులపై తనకు ప్రత్యేకంగా కోపం లేదని మమతా బెనర్జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే బలగాలు పనిచేస్తున్నాయని అన్నారు. "పోలీసులు గూండాలను కాపాడుతున్నారు. బంగాల్ గూండాల చేతుల్లోకి వెళ్లిపోయింది. దీనిపై మా పార్టీ చట్టపరంగా ముందుకు వెళ్తుంది" అని చెప్పారు.

# అమరవీరుల కుటుంబాల కోసం టీజీ-వీర్

పోలీసు అమరవీరుల కుటుంబాలకు అప్పటి ప్రభుత్వాలు ఆదుకున్నాయని అన్నారు. ఇంకా మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకే ఈ టీజీ-వీర్ యాప్ పనిచేస్తుందన్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో అధికారులు, అమరవీరుల కుటుంబాలు వారి సమస్యలను క్యూఆర్ కోడ్ ద్వారా ఈ యాప్‌లో పెట్టవచ్చన్నారు. వారి కోసమే దీన్ని వరంగల్‌లో ప్రారంభించామని తెలిపారు. దీన్ని ఎస్ఐబి డిజైన్ చేసిందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు సంబంధించి ఎక్స్ గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించి సమస్యలను పెట్టవచ్చన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 28 మంది పోలీసు అమరవీరుల కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వారినందరిని ఆదుకుంటామని వివరించారు. వారితో కమిషనరేట్ లో కలిసి వివరాలు తెలుసుకున్నానన్నారు. మొదట చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా తక్కువ వచ్చిందని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇంటి స్థలాల సమస్య ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం లేదని డీజీపీ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నాయన్నారు. మావోయిజం తగ్గిన తర్వాత అభివృద్ధిపై దృష్టి పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 2010 నుంచే మావోయిస్టు ప్రభావం తగ్గిన పక్కనే ఉన్న ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రలో కొంత ఉండేదన్నారు. అది కూడా ప్రస్తుతం తగ్గి పోయిందన్నారు. సెంట్రల్ కమిటీ నేతలు లొంగిపోవడం, కొంత మంది ఎన్కౌంటర్ కావడం వల్ల ప్రభావం తగ్గిందన్నారు. లొంగిపోయిన నక్సల్స్ కోసం మెరుగైన పునరావాసం కల్పించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే వారికి తగిన సహాయం అందించామన్నారు. వారు స్వస్తిగా నిలబడేందుకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో నేరాల ట్రెండ్ మారిందన్నారు. గంజాయి రవాణా ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో ఈగల్ ద్వారా గంజాయికి అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. వేరే ప్రాంతాల నుంచి రాష్ట్రానికి వస్తున్న కట్టడి చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలకు కూడా చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ అందిస్తున్నారని అన్నారు.



# కన్నుల పండుగగా బోనాల ఉత్సవాలు

• అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన

ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, పోచారం శ్రీనివాసరెడ్డి



**ఎల్బీనగర్, ఆగస్టు 9,(నినాదం):** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్‌లోని ప్రసిద్ధ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బహుళ ఏకాదశి సందర్భంగా బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టియూఎఫ్ ఐడిసి చైర్మన్ చల్ల నర్సింహ రెడ్డి, టీపీసీసీ మెంబర్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడ భక్తి ఉంటుందో అక్కడ శక్తి ఉంటుంది" అని అన్నారు. తెలంగాణలో కురుస్తున్న వర్షాలు అమ్మవారి దయేనని, బోనాల అనంతరం అమ్మవారిని వర్షాల కోసం ప్రార్థించగా భారీ వర్షాలు కురిశాయని తెలిపారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టులు నిండుతున్నాయని, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. తన నియోజక వర్గంలో ప్రభుత్వ నిధులతో సుమారు 100 జగదాంబ, దుర్గామాత ఆలయాలు నిర్మించామని, పెద్ద కొండపై రూ.30 కోట్లతో తెలంగాణ తిరుమల దేవస్థానం పేరుతో వెంకటేశ్వర ఆలయం నిర్మించామని తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బోనాల పండుగ మన సనాతన సంప్రదాయం, సంస్కృతికి ప్రతీక అని, లోకకల్యాణం, లోకశాంతి కలగాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ, దేవాలయాల పూజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఆలయ కమిటీ నియామకం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, ధనరాజ్ గౌడ్, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, చిక్కుల్ల శివప్రసాద్, తలారి రమేష్, దుబ్బాక శేఖర్, యాదవ్ రెడ్డి, మహమ్మద్, నబీ,సైదులు, పటేల్, రమేష్ గౌడ్, జగన్నాథం, సుదర్శన్, రేణుక, సంతోష, అరుణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ఆలయాలను సందర్శించిన పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ సిఎంసి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సూరారం డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (SARPL)**
SHRIRAM Asset Reconstruction
(వివిధ SARC ట్రస్టులకు ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)
నమోదిత కార్యాలయం: శ్రీరామ్ హౌస్, నం. 4, బుర్కిట్ రోడ్, టి. నగర్, చెన్నై-600017, కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నం. ఎఫ్ఎఫ్-ఎ-05, ఎ వింగ్, మొదటి అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫీనిక్స్ మార్కెట్ సిటీ, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమ), ముంబై-400070.
వెబ్‌సైట్: www.shriramarc.com; ఫోన్ నం: 1800 120 2389; customercare@shriramarc.com.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కోసం) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (1) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట SARFAESI చట్టముగా రిఫర్ చేయబడును) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8(1)కు అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్/ అసలు రుణదాత/ అస్సైనర్ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి అన్ని హక్కులు టైటిల్ మరియు వాటిపై ప్రయోజనంతో పాటు దానికి కల్పించిన అంతర్లీన సెక్యూరిటీ ప్రయోజనంతో కలిపి ఇందులో దిగువ తెలిపిన రుణగ్రహీతలతో సహా వివిధ రుణగ్రహీతలకు సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ (5) క్రింద వివిధ SARCT ట్రస్ట్ (ఇకమీదట SARPL గా రిఫర్ చేయబడును) ట్రస్టుల యొక్క ట్రస్టీగా తన హోదాతో వ్యవహరిస్తూ **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఆర్థిక ఆస్తులను పొంది దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు అయిన వర్తించు విధముగా తదుపరి వడ్డీ అనుషంగిక వ్యయాలు ఛార్జీలు మొదలగు వాటితో కలిపి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన విధముగా వర్తించే/ ఒప్పంద రేట్ల ప్రకారం దాని వడ్డీతో కలిపి వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన దిగువ మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ SARFAESI చట్టములోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
SARPL అసలు రుణదాతగా ఆర్థిక ఆస్తులకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు టైటిల్ ప్రయోజనాలకు సంబంధించి రంగప్రవేశం చేసారు. దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాలు చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SARFAESI చట్టములోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులను **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారు.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులతో ఒకవేళ జరిపినట్లయితే రుణ/ అస్సైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు దానిపై వడ్డీ కోసం **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** కు లోబడి ఉండును. **మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI చట్టము సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.**

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & ట్రస్ట్ వివరాలు/ ఒరిజినల్ లెండర్ | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|---|
| 1 | NLAP0111004299/ SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | అనమల్ల అనసూర్య, అనమల్ల ప్రభాకర్, అనమల్ల సవ్య, అనమల్ల అనిల్‌కుమార్, ఎనమల అరుణ్ కుమార్ | 02-03-2026 & Rs.175640/- | తెలంగాణ, పిన్: 506223, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ చేర్యాల, సంగారెడ్డి లోకల్, జిల్లా పరిషత్ సిద్దిపేట, మండల పరిషత్ చేర్యాల, చేర్యాల రెవెన్యూ మండలం, మున్సిపల్ కౌన్సిల్ చేర్యాల, సిద్దిపేట రెవెన్యూ జిల్లా, చేర్యాల గ్రామంలోని 130.95 చ.గ.లు లేదా 1178.55 చ.అ.ల విస్తీర్ణం, 328.70 బెంగళూరు టైల్స్ రూఫ్ ఇంటి బిల్టప్ ఏరియా మరియు ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 243 చ.అ.లు మరియు అందులో కట్టడాలలోని మిగిలిన ఖాళీ స్థలం 67.43 గల ఇంటి నెం. 5-22/1 మొత్తం ప్లాట్ విస్తీర్ణం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** చేర్యాల నుండి తీకునూరు రోడ్డు, **పడమర:** వట్టి మల్లయ్య ఇల్లు, **దక్షిణం:** గుస్సి ఆగవ్వ ఇల్లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు. |
| 2 | MLAP0109009192/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | చాంద్ బీ, మొహమ్మద్ అంకూస్, | 02-03-2026 & Rs.581412/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 505467, సిద్దిపేట జిల్లా, అక్కన్నపేట మండలం, గౌరవెల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామంలో ఉన్న ఆర్.సి.సి. ఇంటి నెం. 1-84, దానికి సంబంధించిన ఖాళీ స్థలంతో కలిపి మొత్తం 283.16 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** మొహ్మద్ షరాఫుద్దీన్ ఇల్లు, **దక్షిణం:** ఇతరుల ఖాళీ స్థలం, **ఉత్తరం:** మొహమ్మద్ కరీం సాహెబ్ భూమి. |
| 3 | MHL01090051481/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | మేకల పోచాలు, మేకల గట్టమ్మ, | 02-03-2026 & Rs.738071/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 505184, పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, ఎలకలపల్లి గ్రామంలో మొత్తం 215 చ.గ.ల విస్తీర్ణంతో గల ఇంటి డోర్ నెం. 7-10 (అస్సెస్‌మెంట్ నెం. 898) గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** జి.పి. రోడ్డు, **పడమర:** గాజుల పోచాలు ఖాళీ స్థలం, **దక్షిణం:** జి.పి. రోడ్డు, **ఉత్తరం** : దాత ఖాళీ స్థలం. |
| 4 | NHL01110013084/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | తాటికొండ కనకరాజు, తాటికొండ దేవలక్ష్మి, కోడి రాములు | 02-03-2026 & Rs.202474/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 502276, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట అర్బన్, లింగారెడ్డిపల్లి మండలం, లింగారెడ్డిపల్లి మున్సిపాలిటీ పరిధిలో, లింగారెడ్డిపల్లి రెసిడెన్షియల్ ఏరియా లోని సర్వే నం. 586లో గల 121.00 చ.గ.లు లేదా 1089 చ.అ.లు, మరియు ఆర్.సి.సి. పైకప్పు నిర్మిత విస్తీర్ణం 443.92 చ.అ.లు, మొత్తం ప్లాట్ విస్తీర్ణంతో ప్రస్తుత ఆర్.సి.సి. పైకప్పుతో ఉన్న ఇంటి నెం. 1-31/1 (దక్షిణవైపు భాగం) ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 15 అ.ల వెడల్పు గల రోడ్డు, **పడమర** : బోనాల మల్లేశం ఖాళీ స్థలం, **దక్షిణం:** బోనాల ఉప్పలయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం** : తాటికొండ చందు ఇంటి నెం. 1-31/1 (ఉత్తరవైపు భాగం). |
| 5 | NLAP0111009615/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | వర్ణ రాజేష్, వోర్నం రాజు, గంగం గంగా ప్రసాద్ | 02-03-2026 & Rs.436281/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 503307, నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండలం, అమీర్‌నగర్ గ్రామం, జీపి పరిధిలోపల, అమీర్‌నగర్ గ్రామంలో గల 1,099.8 చ.అ.లు లేదా 122.2 చ.గ.ల మొత్తం సైటు ఏరియా విస్తీర్ణం మరియు ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 856.95 చ.అ.లతో ఆర్‌సిసి రూఫ్ జిపి ఇంటి నెం. 1-130సి యావత్తు. **సరిహద్దులు : తూర్పు:** వి. సురేష్ ఇల్లు, **పడమర:** భీమ్‌గల్-కమ్మర్‌పల్లి మెయిన్ రోడ్, **దక్షిణం:** వి. రాజ లింగం ఇల్లు, **ఉత్తరం** : రోడ్డు. |
| 6 | MLAP0109002078/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | మేరుగు భాగ్య, మేరుగు గట్టయ్య, గాదే మహేందర్ | 05-03-2026 & Rs.284339/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 505208, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ రెవెన్యూ గ్రామం, సంజయ్ గాంధీ నగర్ లోకాలిటీలో గల మొత్తం విస్తీర్ణం 211.50 చ.గ.లు లేదా 177.02 చ.మీ.లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏ.సి.సి. పైకప్పు ఇంటి ప్లింత్ ఏరియా 1103.00 చ.అ.ల విస్తీర్ణంతో మున్సిపల్ ఇంటి నెం. 17-1-2/బి (పిటిఐ నెం. 1104040221) గల ఏ.సి.సి. పైకప్పు ఇల్లు ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 40' వెడల్పు రోడ్డు, **పడమర:** 10' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** మెరుగు సమ్మయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం:** మెరుగు రాజకుమార్ ఖాళీ స్థలం. |
| 7 | NLAP0111008842/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | మూడ భాగ్యమ్మ, మూడ మల్లేష్, వల్లభ్ దిలీప్ | 05-03-2026 & Rs.292840/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 509358, రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ గ్రామం మరియు కడ్తాల్ మండలం, కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో, మాంటిస్సోరి పాఠశాల దగ్గర, సర్వే నెం. 669లో ఉన్న 65 చ.గ.ల స్థలంలో ఉన్న నిర్మాణాలతో సహా, ఇంటి నెం. 10-2ఏ యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 20'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఎ. యాదయ్య ప్లాట్, **దక్షిణం:** ఇతరుల భూమి, **ఉత్తరం:** రఘునందన్ రెడ్డి ప్లాట్. |
| 8 | MLAP0109034215/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | నీలం రాజమ్మ, నీలం మల్లయ్య, | 05-03-2026 & Rs.498749/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 505531, కరీంనగర్ జిల్లా, రామడుగు మండలం, రామడుగు గ్రామంలో మొత్తం 363.00 చ.గ.లు, దానికి సమానమైన 627.187 చ.మీ.ల విస్తీర్ణం కలిగి, ఇంటి ప్లింత్ విస్తీర్ణం 288.00 చ.అ.లు గల పాత ఇంటి నెం. 4-63, కొత్త ఇంటి నెం. 4-63/1 గల ఖాళీ స్థలంతో సహా బెంగళూరు టైల్స్ పైకప్పు ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** సి.సి. రోడ్డు, **పడమర:** రాగం రవి ఇల్లు, **దక్షిణం:** అగుల కనకరాజు ఇల్లు, ఉత్తరం: రాగం రవి ఇల్లు. |
| 9 | MLAP0109051351/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | లేట్ గోషిక కృష్ణహరి మరణించినందున అతని చట్టబద్ధ వారసులు 1) గోసిక నాగలక్ష్మి | 17-03-2026 & Rs.612182/- | తెలంగాణ రాష్ట్రం, పిన్: 505301, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూనగర్‌లో సర్వే నెం. 624లో మొత్తం 139.33 చ.గ.ల విస్తీర్ణంతో, ప్లాట్ నెం.లు 29 మరియు 30లో నిర్మించబడిన డోర్ నెం. 6-2-16/4 (పాత), 8-6-35 (కొత్త) గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** జోగు భూమయ్య ఇ.నెం. 8-6-34, **పడమర:** అడెపు సత్తయ్య కూల్చివేయబడిన ఇ.నెం. 8-6-35 యొక్క మిగిలిన ఖాళీ స్థలం, **దక్షిణం:** మెరుగు బాలయ్య ఇ.నెం. 8-6-45, **ఉత్తరం:** 21' వెడల్పు రోడ్డు. |

ప్రదేశం : తెలంగాణ
తేది : 10.08.2026

సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(SARC ట్రస్ట్ 13 యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)

## బోనాల వేడుకల్లో అమ్మవార్లను దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గణేష్‌నగర్ డివిజన్, చింతల్ డివిజన్, రంగారెడ్డి నగర్ డివిజన్, జగద్గిరిగుట్ట డివిజన్, షాపూర్ డివిజన్, రోడా మేస్త్రి నగర్ డివిజన్, సుభాష్ నగర్ డివిజన్, సాయిబాబా నగర్ డివిజన్, సూరారం డివిజన్లో ఉన్నటువంటి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం, చిత్తరమ్మ దేవాలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ప్రార్థించారు. నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి.. మార్పునకు నాంది పలకాలి..

బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్



**కోదాడ,ఆగస్టు 9(నినాదం):** యువత రాజకీయాల్లోకి వచ్చి మార్పునకు నాంది పలకాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం బరకత్‌గూడెం గ్రామంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నిరుద్యోగ యువత సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నీతి, నిజాయితీ, ధర్మంతో కూడిన నాయకత్వం ఉంటేనే దేశంలో మార్పు సాధ్యమవుతుందని, అందుకు యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతోమంది బలహీనవర్గాల విద్యార్థులు ఆత్మబలి దానాలు చేశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 8,500 కోట్ల మేర పేరుకుపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించడంతో పాటు ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, గురుకులాల సంఖ్యను పెంచాలని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే బీసీ ఉద్యమ రథసారథి ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో పెద్దఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు, బరకత్‌గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏనుగుల నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్‌చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రాంబాబు, సంద్రాల లింగయ్య, వేట శివాజీ, బడుగుల నాగార్జున, గడ్డం లక్ష్మీనారాయణ, ఆకుల గోపీచంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్ బోనాలు





• బోనాలకు ముఖ్య అతిథిగా హాజరైన

సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి రాజు

**సంగారెడ్డి బ్యూరో,ఆగస్టు 9 (నినాదం):** సంగారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాల వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల మహోత్సవం సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐబీ వద్ద నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో అమ్మవారి శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ కళాకారుల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పు వాయిద్యాల మోతతో ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. కోలాటాల బృందాలు తమ ప్రదర్శనలతో సందడి చేశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. పులిమామిడి రాజు బోనాల కార్యక్రమం మరియు పలారం బండిలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ దుర్గామాత సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులబాంధవులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. బోనాల ఊరేగింపులో భక్తి, సంప్రదాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, సర్పంచ్ సతీష్, కౌన్సిలర్ వెంకట రమణ, మాజీ కౌన్సిలర్ మందుల నాగరాజు, మాజీ సర్పంచ్ విజయ బాస్కర్, ఎస్ వి శ్రీను, రామకృష్ణ, తిర్మల్, శ్రీనివాస్, పవన్, రాజేష్, నందు, బుస్స సాయి, మన్నె మల్లేష్, పవన్, బస్వరాజ్, వినోద్, సుధాకర్, యాదగిరి, అభిలాష్, భువన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. పి.ఎం.ఆర్. యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, నల్ల సాయి, సోమ శంకర్ పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# భానూరు బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే





ఆత్మీయ స్వాగతం పలికిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**పటాన్చెరు, ఆగస్టు 09(నినాదం):** ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతల ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకలతో భానూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయాల్లో భాగమని పేర్కొన్నారు. బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రవీందర్ రెడ్డి, నరేందర్, సాగర్, శివయ్య, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఎల్ఏలతో జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి సమావేశం



**సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు 9 (నినాదం):** సంగారెడ్డి నియోజక వర్గానికి చెందిన 282 మంది బి ఎల్ ఎ ల సమావేశం ఈ నెల 10 సోమవారంం నాడు సాయంత్రం 4:00 వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ మల్కాపూర్ నిర్వహించబడుతుందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏటీఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ లు కౌన్సిలర్ లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా రేపు సాయంత్రం 4:00 గంటల వరకు వెంకటేశ్వర గార్డెన్స్ మల్కాపూర్ చేరుకోవలసిందిగా ఆమె కోరారు. అలాగే, ప్రతి బూతుకు సంబంధించిన బి ఎల్ ఎ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## భీంరావును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిద్ధిపేట బ్యూరో,ఆగస్టు 09 (నినాదం) :** అక్బర్‌పేట--భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూంపల్లి భీంరావుకు ఇటీవల కాలుకు వెరికోస్ వెయిన్స్‌కు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి భీంరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, బేగంపేట సర్పంచ్ అనబోయిన చంద్రశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూతురు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి ప్రదీప్ రెడ్డి, పోతారం ముత్యాలు, తిప్పనపోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (SARPL)**
SHRIRAM Asset Reconstruction
(వివిధ SARC ట్రస్టులకు ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)
నమోదిత కార్యాలయం: శ్రీరామ్ హౌస్, నెం. 4, బుర్కిట్ రోడ్, టి. నగర్, చెన్నై-600017,
కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నెం. ఎఫ్ఎఫ్-ఎ-05, ఎ వింగ్, మొదటి అంతస్తు, ఆర్ట్ గిల్డ్ హౌస్, ఫొనిక్స్ మార్కెట్ సిటీ, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమ), ముంబై-400070.
వెబ్‌సైట్: www.shriramarc.com, ఫోన్ నెం. 1800 120 2389, customercare@shriramarc.com.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/లు ల కొరకు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (1) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట **"SARFAESI చట్టము"**గా రిఫర్ చేయబడును) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8(1)కు అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్/అసలు రుణదాత/అస్సైనర్ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి అన్ని హక్కులు టైటిల్ మరియు వాటిపై ప్రయోజనంతో పాటు దానికి కల్పించిన అంతర్లీన సెక్యూరిటీ ప్రయోజనంతో కలిపి ఇందులో దిగువ తెలిపిన రుణగ్రహీతలతో సహా వివిధ రుణగ్రహీతలకు సంబంధించి SARFAESI చట్టములోని సెక్షన్ (5) క్రింద వివిధ SARCT ట్రస్ట్ (ఇకమీదట **"SARPL"** గా రిఫర్ చేయబడును) యొక్క ట్రస్టీగా తన హోదాతో వ్యవహరిస్తూ **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఆర్థిక ఆస్తులను పొంది దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు అయిన వర్తించు విధముగా తదుపరి వడ్డీ అనుషంగిక వ్యయాలు ఛార్జీలు మొదలగు వాటితో కలిపి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన విధముగా వర్తించే/ఒప్పంద రేట్ల ప్రకారం దాని వడ్డీతో కలిపి వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన దిగువ మొత్తాలను తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ SARFAESI చట్టములోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
SARPL అసలు రుణదాతగా ఆర్థిక ఆస్తులకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు టైటిల్ ప్రయోజనాలకు సంబంధించి రంగప్రవేశం చేసారు. దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాలు చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SARFAESI చట్టములోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులను **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారు.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులతో ఒకవేళ జరిపినట్లయితే రుణ/అస్సైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు దానిపై వడ్డీ కోసం **శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** కు లోబడి ఉండును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI చట్టము సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.


| క్ర. సం. | రుణ ఖాతా నెం. & ట్రస్ట్ వివరాలు/ ఒరిజినల్ లెండర్ | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|---|
| 1 | M090LALONS00000 5011192/SARC TRUST 13/ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ | మంద స్వర్ణ లత, మంద ఇస్సాక్, మంద కార్తీక్ | 18-03-2026 & రూ. 1310086/- | ఆంధ్రప్రదేశ్, పిన్: 506015, వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మం., భీమారం గ్రా., కొత్త జీపిహెచ్ నెం. 2-483, ఇంటి నెం. 55-2-993, ఆర్‌ఎస్ నెం. 11/ఏలో ఆర్‌సిసి రూఫ్‌తో కూడిన స్థలంలో 183.0 చ.గ.ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూ: పురుషోత్తం యొక్క ఇల్లు, పడమర: అబ్దుల్ నబీ అన్సీ యొక్క ఖాళీ భూమి, దక్షిణం: ఎం సుధాకర్ అస్తి ఇంటి నెం. 55-2-992, ఉత్తరం: రోడ్డు. |

ప్రదేశం: వరంగల్
తేది: 10-08-2026

సం/- అధీకృత అధికారి, మెస్సర్ శ్రీరామ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(SARC ట్రస్ట్-13 యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తూ)

## వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 9(నినాదం):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గొని శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 9(నినాదం):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. తార్నాక డివిజన్‌తో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించిన ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్‌లోని హనుమాన్ నగర్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ప్రత్యేకంగా బోనం ఎత్తుకున్న మోతె శ్రీలత శోభన్ రెడ్డి, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు, మహిళలతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంస్కృతిక వారసత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో బోనాల ఊరేగింపులు, భక్తి కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.



## శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు సుశీకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 9 (నినాదం):**
తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి సీతమ్మ గత వారం రోజుల క్రితం వృద్యాపం తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రామ కృష్ణాపురంలో కాసు శ్రీనివాస్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా కీ.శే సీతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు,మాతృమూర్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కీ.శే సీతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి , సంజీవరెడ్డి,జగన్ రెడ్డి, అంజిరెడ్డి,శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్, శ్రీరాములు,నరేందర్ గౌడ్, బచ్చుపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**చెన్నూర్, ఆగస్టు 9 (నినాదం):**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణ కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసులు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆదివాసీ సంఘాల నాయకులు జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసులకు ఈ రోజు ఎంతో ప్రత్యేక మైనదని పేర్కొన్నారు. ఆదివాసుల హక్కుల రక్షణ కోసం 1982లో జెనీవాలో ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రోజును ప్రకటించిందని, 1992 నుండి 2002 వరకు ఆదివాసీ దశాబ్దంగా గుర్తించిందని గుర్తుచేశారు. ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలు జరుగుతున్నా, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు ఇవే: మినీ ఐటీడీఏ: మంచిర్యాల జిల్లాలో ఆదివాసుల సంక్షేమం కోసం తక్షణమే మినీ ఐటీడీఏ (ఌణూ) ఏర్పాటు చేయాలి. చట్టాల అమలు: ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నట్లే, నాన్-ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఆదివాసీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ఎస్టీ జాబితా సవరణ: ఎస్టీ (ఞ) జాబితా నుండి లంబాడాలను తొలగించాలి. విద్యా సౌకర్యాలు: మంచిర్యాల జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలి. చెన్నూర్‌లో కార్యక్రమం ముగిసిన అనంతరం, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివాసీలంతా కలిసి భారీ సంఖ్యలో 'చలో కొత్తగూడెం' కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ వేడుకల్లో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేక శేఖర్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చెడంక మాంతయ్య, అధికార ప్రతినిధి బండి రమేష్, కోశాధికారి పెద్దల వెంకటేష్, సాంస్కృతిక కార్యదర్శి మాడె సమ్మయ్య పాల్గొన్నారు. వారితో పాటు ాూఖ నాయకులు బోయిని నగేష్ దొర, బిస్కుల లక్ష్మణ్, చెన్నూర్ మండల అధ్యక్షులు దుగ్నే జైలు, కోటపల్లి అధ్యక్షులు ఆత్రం మధుకర్, సంకారం సర్పంచ్ మడే అర్జయ్య, ఆదివాసి నాయకులు ఈగం లక్ష్మణ్, ఎనుక సంతోష్, మేకల పవన్, పసుల పున్నం, అర్క రాజకుమార్, బోగారపు రాజేష్, చెడంక భరత్, ఈగం మహేష్, అంజి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## వైభవంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

### -నెత్తిన బోనమెత్తిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని కరీంనగర్‌లోని భగత్‌నగర్, రాంచంద్రపూర్ కాలనీ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సునీల్ రావు స్వయంగా నెత్తిన బోనమెత్తుకుని మహిళలతో కలిసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మహిళలు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన బోనాలను తలపై మోసుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రజల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు కరీంనగర్‌తో పాటు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు వృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సొగాని కొమురయ్య, నలువాల రవీందర్, చొప్పరి జయశ్రీ--వేణు, పొన్నం లక్ష్మి--మొండయ్య గౌడ్‌తో పాటు భగత్‌నగర్, రాంచంద్రపూర్ కాలనీ మున్నూరు కాపు సంఘాల సభ్యులు, కుల పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి

**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం)**
ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కరీంనగర్‌లోని శుభ మంగళ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం బీజేపీ మండల, జోన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుంచి జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ప్రారంభించి, మండలాల వారీగా తిరంగా యాత్రలు నిర్వహించాలని సూచించారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఆగస్టు 12 నుంచి 14 వరకు స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల విగ్రహాలను శుభ్రపరచడంతో పాటు స్మారక చిహ్నాల పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కూడళ్లలో తిరంగా ర్యాలీలు, దేశభక్తి కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా దేశ ప్రజల ఐక్యత, సమైక్యత, అఖండతకు ప్రతీక అని సాయిని మల్లేశం పేర్కొన్నారు.

## ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

# ఆర్థిక సహకారంతో ఉన్నత స్థాయికి ఎదగాలి

- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య
- 130 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల చెక్కుల అందజేత




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :**
ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆర్థిక సాయం అందుకుంటున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఉద్బోధించారు. నిజామాబాద్ నగరశీ లోని అమ్మ వెంచర్‌లో గల ఎస్ ఆర్ కె ఫంక్షన్ హాల్‌లిలో ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్కాలర్షిప్ పొందిన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మొత్తం 30 మంది ఉత్తమ విద్యార్థులకు 13 లక్షల రూపాయల మేరకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. "స్కాలర్‌షిప్ తీసుకునే విద్యార్థులు జీవితంలో సక్సెస్ కావాలనే బృహత్తరమైన సంకల్పంతో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించాలనే దృక్పథం అభినందనీయమన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు బానిసలుగా మారి తమ ఉజ్వల జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రమశిక్షణతో కూడిన జీవితాలను విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకుని తమ తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఫౌండర్ శివారెడ్డి మాట్లాడుతూగత ఐదేళ్లుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామన్నారు. స్కాలర్‌షిప్ తీసుకున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో మీరు కూడా ఇతరులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చే స్థాయికి ఎదగాలని శివారెడ్డి ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులను ఎప్పటికీ మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఫౌండర్ శిరీషతో పాటు ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఘనంగా యువజన కాంగ్రెస్

# 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**కల్వకుర్తి, ఆగస్టు 9 (నినాదం):**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నీ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసబాల్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం మాజీ బృంగి సర్పంచ్ ఆనంద్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీస బాల్ రాజు మాట్లాడుతూ, నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మంచి వేదిక అని అన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం, పట్టణంలో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, కల్వకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ, జిల్లెల ఉప సర్పంచ్ రవి,యువజన కాంగ్రెస్ నాయకులు జమ్ముల శ్రీకాంత్, దున్న భాస్కర్, విజయ్ భాస్కర్, పక్రుద్దీన్ , శివ,ఎముక శ్రీహరి, కుర్మయ్య, బంగారయ్య, తదితరులు ఉన్నారు.

# తాగు నీటి పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు



**కల్వకుర్తి ఆగస్టు 9 (నినాదం):**
తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ గడ్డ మీది తండా గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డ మీది తండా గ్రామ సర్పంచ్ బాణావత్ సరోజ బీమ్లల్,గ్రామ ఉప సర్పంచ్ ఇస్లవత్ శాంతి జాన్య ,మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్ష కాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరుకొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజారుల ఇష్టారాజ్యం?

### -దేవుడు వరం ఇచ్చిన పూజారి అడ్డు పడ్డట్లు వ్యవహారం
### -ఆలయ చైర్మన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరిన భక్తులు



**కల్వకుర్తి ఆగస్టు 9 (నినాదం):**
ఉరుకొండ మండలంలోని ఉరుకొండపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఓ పూజారి తీరుపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఒక పూజారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రంటూ దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడ్డట్టు వ్యవహారం జరుగుతున్నట్లు ఇప్పటికైనా ఆలయ చైర్మన్ కనీసం మరియు ఆలయ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి వస్తుంటారు. ముఖ్యంగా వారాంతాలు, పర్వదినాలు, ప్రత్యేక పూజల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. అయితే భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు లేకపోవడం, దర్శనం విషయంలో స్పష్టత లేకపోవడం, పూజల నిర్వహణలో పారదర్శకత లోపించిందని భక్తులు వాపోతున్నారు. ఆలయంలో పూజలు, ప్రత్యేక సేవలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రకటించాలని భక్తులు కోరుతున్నారు. ఎలాంటి పూజకు ఎంత రుసుము చెల్లించాలి, అందుకు సంబంధించిన రశీదు ఇవ్వాలా అనే విషయాలపై స్పష్టత ఉండాలని అంటున్నారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడితో సమానంగా వ్యవహరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భక్తుల ఆరోపణలపై ఆలయ అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పూజా కార్యక్రమాలు, సేవలు, విరాళాల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పవిత్రమైన ఆలయంలో భక్తుల విశ్వాసానికి భంగం కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. భక్తుల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, నిజానిజాలను నిర్ధారించి, తప్పులు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఉరుకొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో సమస్యలకు అధికారులు ఎప్పుడు పరిష్కారం చూపుతారో వేచి చూడాలి.

# జాబ్ మేళా నిర్వహించటం అభినందనీయం

### -జాబ్ మేళాలో సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :**
నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీరామ గార్డెన్ లో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో జాబ్ మేళా నిర్వహించటం అభినందనీయమన్నారు. రాజకీయంతో పాటు ప్రజల అభివృద్ధికి పాటుపడే వారు అరుదుగా ఉంటారన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెక్నాలజీని వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కానీ అదే టెక్నాలజీకి వ్యసనం కాకూడదని సూచించారు. ఉద్యోగాలు రానివాళ్లు నిరాశ చెందకుండా మరింత ప్రయత్నించాలన్నారు. ప్రస్తుత ప్రయత్నాన్ని అనుభవంగా పొంది భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిదుకోవాలన్నారు. ఇందూరు యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉంది, వారి ప్రతిభకు అవకాశం కల్పించడం కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఇందూరు భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తారని, తన బిడ్డ మంచి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలనేది వారి కోరిక అన్నారు. యువతకు ఉద్యోగం కల్పించడం అంటే కేవలం ఒక వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం కాదని ఒక కుటుంబానికి భరోసా ఇవ్వడం అని స్పష్టం చేశారు. యువతకు సరైన వేదిక దొరకడం లేదని ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని 70కి పైగా కంపెనీలను ఒకే వేదిక పైకి తీసుకోవచ్చామని తెలిపారు. ఇంటర్వ్యూలకు వెళ్లినప్పుడు భయపడకుండా తమపై నమ్మకం పెట్టుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం తప్పనిసరిగా హైదరాబాద్కి ఇతర నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గాలన్నారు. నిజామాబాదులో అవకాశాలు పెరగాలని అదే తన లక్ష్యమని పేర్కొన్నారు. నిజామాబాద్ ను ఐటీ హబ్ గా మార్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానన్నారు.

## రైస్ మిల్లర్లను కాపాడేందుకు పన్నాగాలు..!




**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 9, (నినాదం):**
దామరగిద్ద మండలంలో పట్టుబడిన పిడిఎస్ బియ్యం లారీ వ్యవహారంలో సివిల్ సప్లై అధికారుల (ఌలు) వైఖరి పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో రేషన్ బియ్యం దొరికితే వెంటనే ఘటనా స్థలంలోనే పంచనామా నిర్వహించి '6ా' కేసులు నమోదు చేసిన అధికారులు, ఇప్పుడు 555 బ్యాగుల (290 క్వింటాళ్లు) భారీ లోడుతో దొరికిన లారీ విషయంలో కాలయాపన చేయడం వెనుక అసలు దోషులను తప్పించే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారుల వివరణకు.. క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతనేది?**
శనివారం రాత్రి గ్రామస్తులు పట్టుకున్న ఈ లారీపై విచారణ చేపట్టిన డీటీలు చెప్పిన సమాధానాలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల మధ్య తీవ్ర వైరుధ్యం కనిపిస్తోంది.

**అధికారుల వెర్షన్....**
మరికల్ లో లోడ్ చేసుకున్న లారీ దామరగిద్ద మీదుగా వెళ్తుండగా, వర్షం పడే అవకాశం ఉండటంతో లారీకి తాడ్పాల్ (పట్టా) కప్పమని సీజ్ చేయబడిన స్థానిక రైస్ మిల్ ఓనర్‌ను కోరినట్లు డీటీలు చెబుతున్నారు.

**గ్రామస్తుల వెర్షన్ వీడియో ఆధారాలు...**
గ్రామస్తులు లారీని పట్టుకునే సమయానికే దానికి తాడ్పాల్ పూర్తిగా కప్పి ఉంది. అంతేకాకుండా లారీతో పాటు అక్కడున్న ఒక బొలెరో వాహనం దృశ్యాలు కూడా సోషల్ మీడియా వీడియోలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**'టెక్నికల్ ఇష్యూస్' పేరిట కాలయాపన?**
మరికల్ రైస్ మిల్లర్లు, లారీ ఓనర్, డ్రైవర్, ఆషన్ పల్లి లోని సీజ్ చేయబడిన రైస్ మిల్ నిర్వాహకులపై స్పష్టమైన అనుమానాలు ఉన్నప్పటికీ అధికారులు ఆచితూచి వ్యవహరించడం వెనుక 'పెద్దల' హస్తం ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో నిమిషాల్లో ముగించే పంచనామా ప్రక్రియను పక్కనపెట్టి, ఇప్పుడు ఉన్నపళంగా 'టెక్నికల్ ఇష్యూస్' తెరపైకి తీసుకురావడంపై ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. సెలవుల కారణాన్ని చూపుతూ బియ్యం శాంపిల్స్ టెస్టింగ్ కి పంపామని, ఆ రిపోర్ట్ వచ్చాకే చర్యలు ఉంటాయని డీటీలు దాటవేత ధోరణి అవలంబించడం అసలు సూత్రధారులను కాపాడేందుకేనని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, ఈ అక్రమ బియ్యం దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కోదేరు ఆగస్టు 9 (నినాదం) :**
కోడేరు మండల మండల పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన వీరపాగ దేవమ్మ వారం రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఆమె దశదినకర్మకు మొగిలి ఆంజనేయులు(ఆర్మీ జవాను) తల్లి అయినా మొగిలి ఈశ్వరమ్మ తో 10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని వారికి ఫోన్లో మాట్లాడి ధైర్యం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ పెద్దలు యువకులు వీరపాగ కిరణ్ పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులు మొగలి ఆంజనేయులు ఆర్మీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు..

## ఘనంగా ప్రపంచం ఆదివాసీ దినోత్సవం

### -ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడాలి
### -ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు



**చింతలమానేపల్లి ఆగస్టు 9(నినాదం):**
కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా చింతల మా నేపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగా యి. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నాయకులతో కలిసి సర్పంచ్ మేకల పోషక్క, ఉప సర్పంచ్ టోశీబ్రే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల పోషక్క మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు తమ హక్కుల కోసం, జల్--జంగల్--జమీన్ కోసం సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కొమురం భీం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఆదివాసీ సమాజానికి చెందిన భాష, యాస, కళలు, జానపద గీతాలు, నృత్యాలు, పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానం దేశ సాంస్కృతిక వైవిధ్యానికి అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. ఈ గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆదివాసీ యువతకు నాణ్యమైనవిద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలకు సాధికారత, రైతులకు అండగా నిలవడం, మెరుగైన వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే సమయంలో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందితేనే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందినట్లవుతుందని అన్నారు. ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బోనాల వేడుకల్లో అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, నవంబర్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని గురుమూర్తి నగర్, శ్రీరామ్ నగర్, రంగారెడ్డి నగర్, ఐ డి ఏ జీడిమెట్ల, సూరారం , టు బిహెచ్ కె క్రైసర్ నగర్ ప్రాంతాల్లోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ గురుకులాల్లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం

**అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు**



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 9 (నినాదం):** సంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన (పార్ట్‌టైమ్) ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన, ఇంగ్లిష్ మీడియంలో బోధించగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు.

**డిగ్రీ లెక్చరర్ పోస్టులు:**
సంగారెడ్డి డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బోటనీ, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

**జూనియర్ లెక్చరర్ పోస్టులు:**
ప్రతిభా జూనియర్ కళాశాల (బాలురు)లో కామర్స్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్, నారాయణఖేడ్ పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో జువాలజీ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.
పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్
**(పిజిటి) పోస్టులు:**
సిర్గాపూర్ పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్, కాంగ్టి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, సోషల్ స్టడీస్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలికలు)లో సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

**(టి జి టి ) పోస్టులు:**
నారాయణఖేడ్ పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో ఇంగ్లీష్, కాంగ్టి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, జిన్నారం పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో మ్యాథ్స్, మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలికలు)లో మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. మానూర్ ఎట్ కరాస్ గుత్తి పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలికలు)లో సోషల్ స్టడీస్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జిన్నారం పాఠశాల ఏ జూనియర్ కళాశాల (బాలురు)లో స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టు ఒక్కటి ఖాళీగా ఉందని పేర్కొన్నారు.

**విద్యార్హతలు..**
డిగ్రీ లెక్చరర్ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. అదే సబ్జెక్టులో పీహెచ్.డి./ఎన్ ఈ టి/ఎస్ ఈ టి కలిగిన అభ్యర్థులకు వరుసగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పి జి టి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బిఈడి. ఉత్తీర్ణులై ఉండాలి. టి జి టి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీతో పాటు బిఈడి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ (PD) పోస్టుకు ఏదైనా డిగ్రీతో పాటు బీపీఈడి /ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 11న ఉదయం 9.00 గంటలకు రీజనల్ కోఆర్డినేటర్, గిరిజన సంక్షేమ గురుకుల కార్యాలయం, మానసాహిల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జిరాక్స్ సెట్లతో డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని రీజనల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు తెలిపారు. బాలికల విద్యాలయాల్లో కేవలం మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డి సి ఓ -- సంగారెడ్డి జిల్లా: 9849237238 నంబర్‌లో సంప్రదించాలని గిరిజన సంక్షేమ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు సూచించారు.

# 10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి

**క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం**

**బిలిసంగారెడ్డిలో 2కె రన్ ప్రారంభంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**




**సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు 9 (నినాదం):** బీజేపీ కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా "ఆగస్టు 10న జరిగే జైల్ భరో" ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో సీఐటీయూ యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైల్ భరో జయప్రదానికై 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దా మని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఎంద రో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని సంపదను సార్వభౌమత్వాన్ని విదేశీ సంస్థలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతోందని ఆయన దుయ్యబట్టారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని అన్నారు. అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులకు కార్మిక చట్టాలను ఒక్క కలం తోనే 29 చట్టాలను రద్దుచేసి వాటన్నింటినీ నాలుగు కోడ్స్ గా తీసుకురావడం అంటే కార్మికులు వారి మౌలిక హక్కులను పూర్తిగా హరించడమే అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నష్టం వాటి విధానాలని అవలంబిస్తున్న బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణకు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున బిజెపి పాలనకు చరమగీతం పాడితే తప్ప ఈ విధానాలను తిప్పి కొట్టలేమన్నారు. అందుకోసం ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశం, జి సాయిలు, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు నరేష్ మోహన్ రాజు శ్రీధర్ యాదయ్య మల్లారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో

# కుక్కల బెడద..

**ప్రయాణికుల భయం.. భయం!**



**మంచిర్యాల, ఆగస్టు 9(నినాదం):** రైలు ఎక్కేందుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులకు ఇప్పుడు రైలు ప్రయాణం కంటే స్టేషన్ పరిసరాల్లో సంచరిస్తున్న కుక్కలే భయపెడుతున్నాయి. గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, చిన్నారులతో వచ్చే కుటుంబాలు కుక్కలను చూసి భయపడుతున్నారు. రైలు కోసం వేచి ఉండే సమయంలో కుక్కలు ఒక్కసారిగా వెంటపడటం, మొరగడంతో ప్రయాణికులు ఉలిక్కిపడుతు న్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొంది. అధికారులు స్పందించి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో కుక్కల బెడదను నియంత్రించి, ప్రయాణికులకు భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల కదనభేరి.. నేడు జైల్‌భరో

**కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ సమరశంఖం**

**రూ.26 వేల కనీస వేతనం కోసం... ఇక సమరమే**

**సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య పిలుపు**



**సుల్తానాబాద్, ఆగస్టు9 (నినాదం):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీ యూ నాయకులు తాండ్ర అంజయ్య, మాతంగి రా జమల్లులు కార్మికులకు పిలుపుని చ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద సంఖ్యలో కార్మికు లు కార్య క్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై త మ నిరసనను చాటాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయా లని, వీఎన్ రాంజీ పేరును ర ద్దు చేయాలని, 2023 విద్యుత్ సవరణ బిల్లును ఉపసం హరించుకో వాలని, రైతు వ్యతిరేక విదేశీ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాం డ్ చేశారు. అలాగే కార్మికుల కు కనీస వేతనం రూ. 2 6 వేలుగా నిర్ణయించి, ఉద్యోగ భద్రత కల్పించాల ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరిం చే విధానాలను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవా లని నాయ కులు స్పష్టం చేశారు. జైల్‌భరో కార్యక్ర మంలో కార్మికవర్గం ఐక్యంగా పాల్గొని విజయ వం తం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమం లో సీఐటీయూ సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, కో-కన్వీనర్ మాతంగి రాజమ ల్లు, రైస్‌మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌవుం డ్ల బ్రహ్మాచారితో పాటు ప్రసాద్, కిరణ్, హరికిషన్, శంకర్, తిరుపతి, స్వామి, మహేందర్, అశోక్, రమే ష్, సురేష్,వెంకటేష్, శీను,లారీ డ్రైవర్లు తిరు పతి, మంజూర్, కిరణ్,దాస్ పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా ఉండాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**రాజేంద్రనగర్, ఆగస్టు 9 (నినాదం):** నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ మైసమ్మ గుడి వద్ద బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్పీకర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు స్పీకర్ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ , నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, ఎర్రోళ్లవేణు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎలమంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మురిసిపోయింది.

# పాపం పసివాడు.. మానవీయ కోణం..

**పిల్లి కోసం అట్ట గూడు కట్టాడు.. తన మట్టి గూడు వదిలి వెళ్ళిపోయాడు**

**నారా యణపేట మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన ప్రతి ఒక్కరి గుండెను పిండివేస్తోంది. అమా యకత్వం, జంతువులపై అపరిమితమైన ప్రేమ కలిగిన ఒక ఎనిమిదేళ్ల పసివాడి ఆశలు, ఆకాంక్షలు ఆ నిమి షంలో ముగిసిపోవడం తీరని శోకం. ఆ మూడవ తరగతి చిన్నారి రంజిత్ అమర ప్రేమను, అతడు మనకు వదిలివె ళ్లిన తీపి జ్ఞాపకాలను మానవీయ కోణంలో ఆవిష్కరించే కథనం మీ ముందుంచుతుంది "నినాదం పత్రిక".**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 9, (నినాదం):**



**పిల్లి కోసం అట్టగూడు కట్టిన చిన్నారి...**
**కాలం తీరి పైలోకానికెళ్లాడు!**
పేరులో 'రంజిత్'... పరుగులో 'విజయం' సాధించా లని ఆ తల్లిదండ్రులు ఆశగా పేరు పెట్టుకున్నారు. తమ పేదరికం తీరి, కష్టాలు తప్పుతాయని, కంటికి రెప్పలా పెంచుకుంటున్న కొడుకు పెద్ద చదువులు చదివి ఊరికే వెలుగు తెస్తాడని గురునాథ్, సంగీత దంపతులు కలలు కన్నారు. కానీ, ఆ విధాత రాసిన రాత ముందు ఆ కన్నుల వెలుగు ఆరిపోయింది. పాముకాటుకు గురై అమా యకపు మూడవ తరగతి విద్యార్థి రంజిత్ లోకాన్ని విడిచివెళ్లిన తీరు ఎక్లాస్పూర్ గ్రామాన్ని కంటితడి పెట్టించింది.

**ఆ చిన్నారి హృదయం ఎంత విశాలమైనదో...**
రంజిత్ ది మట్టి ఇల్లే కావచ్చు, కానీ ఆ చిన్నారి మనసు బంగారం. ఇంటి ఆవరణలో ఆడుకునే ఒక చిన్న పిల్లిపిల్లను దత్తత తీసుకున్నాడు. దానికి వర్షం తగలకుండా, చలి తగలకుండా ఉండేందుకు తన చేతులతో ఒక అట్టపెట్టెను సేకరించి దానికి రెండు



ముచ్చటైన కిటికీలు, రెండు చిన్న తలుపులు తయారు చేశాడు. ఉదయం పాఠశాలకు వెళ్లే ముందు ఆ పిల్లిపిల్లను భద్రంగా ఆ గూటిలో ఉంచి, బడి నుంచి రాగానే దానికి అన్నం పెట్టి, దానితోనే తన లోకాన్ని మర చిపోయి ఆడుకు నేవాడు. స్కూలు నుండి వచ్చి (హోమ్‌వర్క్) పూర్తికాగానే ఆ పిల్లితో కాలక్షేపం చేస్తూ, దానికి ఆప్యాయతను పంచడం రంజిత్ కు అలవాటు. ఊరిలోని ప్రతి చిన్నారికీ రంజిత్, ఆ పిల్లిపిల్లల మధ్య ఉన్న అనుబంధం బాగా తెలుసు.

కన్నీళ్లు పెట్టిస్తున్న తల్లిదండ్రుల ఆవేదన
"వాడు కట్టిన అట్టగూటిలో ఆ పిల్లి భద్రంగానే ఉంది నాయనా... కానీ మట్టి ఇంట్లో మా బిడ్డే లేడాయె!" అంటూ ఆ తల్లిదండ్రులు గుండెలు విలవిలలాడేలా ఏడుస్తుంటే, ఓదార్చడం ఎవరి తరమూ కావడం లేదు. పిల్లికి నీడ ఇచ్చిన ఆ చిన్ని చేతులు... ఈ రోజు కాలం చేసిన కాటుకు మట్టిలో కలిసిపోయాడు. రంజిత్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, జంతువులపై అతడు చూపించిన కల్మషం లేని ప్రేమ, ఆ చిన్నారి జ్ఞాపకాలు ఆ గ్రామంలో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి. అమాయకత్వానికి, అపరిమితమైన ప్రేమకు నిలువెత్తు రూపం... చిన్నారి రంజిత్! నీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిద్దాం.

# సమస్యలకు కేంద్రంగా దుగ్గొండి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు**

**వాటర్ ట్యాప్ ల వద్ద పేరుకుపోయిన నాచు**

**గాలికి వదిలేసిన విద్యార్థుల ఆరోగ్యం**

**విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ఉపాధ్యాయులే కాంట్రాక్టర్కు సహకరింపు..!**

**సమయానికి శుభ్రం చేయని వాటర్ ట్యాంక్.?**

**ప్రిన్సిపల్ అండతో విధుల దుర్వినియోగం చేస్తున్న ఒక మహిళ వర్కర్.?**

**డ్యూటీకి వచ్చినట్లు భర్తతో ఫోర్జరీ సంతకాలు..?**



**నర్సంపేట ఆగస్టు 9 (నినాదం) :** వరంగల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ దుగ్గొండి హాస్టల్ ను ప్రస్తుతం చెన్నారావు పేట మండల కేంద్రంలో ప్రైవేట్ బిల్డింగ్లో నిర్వహిస్తున్నారు . అయితే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో హాస్టల్ లో కలుషిత వాతావరణం కనపడుతుంది. ఎక్కడ చూసినా పేపర్ ప్లేట్స్,వాటర్ గ్లాసుల,చెత్త,చెదారాలతో నిలిచిపో యింది. ఇదేమి అని అడుగుతే నిర్లక్ష్య సమాధానాలు చెపు తున్నారు. ఇది ఇలా ఉండగా విద్యార్థులు నిత్యం అవస రాల కోసం వాడుకునే వాటర్ ట్యాప్ ల వద్ద పాకూరు పేరుకుపోయి ప్రమాదకరంగా మారాయి దానిని పాటించుకున్న లేదు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యాలను,భవిష్యత్తును గాలికి వదిలేస్తు పిల్లలకు పాఠాలు చెప్పడంలో కంటే ఇతర విషయాల పైనే మక్కువ చూపిస్తున్నారు. విద్యార్థులకు సమయానికి అన్ని వసతులు చేకూరేలా చూడాల్సిన ఉపాధ్యాయులు కాం ట్రాక్టర్ కు సహకారాలు అందించుకుంటూ విద్యార్థుల ఆరోగ్యాలను భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా వినపడుతున్నాయి. అయితే వాటర్ ట్యాంక్ సమయానికి శుభ్రము చేయకపోగా వాటర్ ట్యాంక్ లో ప్రమాదకర స్థాయిలో నాచు పేరుకుపోయి నీళ్ల అశుభ్రంగా మారాయని సమాచారం. ఇద్దరు మహిళా అటెండర్లు, ఇద్దరు మహిళా వాచ్మెన్లు మొత్తం నలుగురు మహిళా వర్కర్లు ఉనారు అయితే పై అధికారులకు తెలియకుండా ప్రిన్సిపల్ అండదండలతో మార్చ్ నెల నుండి ఒక వర్కర్ విధులకు హాజరు కాకుండా తన భర్తతో రిజిస్టర్లో నకిలీ సంతకాలు చేస్తున్నట్టు సమాచారం ఈ విషయం గురించి పై అధికారులను వివరణ కోరగా మాకు ఈ విషయం పై ఎటువంటి సమాచారం లేదు అంటు బదిలిస్తున్నారు.







## బోనాల పండుగ వేడుకల్లో నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** బోనాల పండుగ సందర్భంగా భౌరంపేట్‌లో ప్రత్యేకంగా ఎద్దులతో అలంకరించిన బోనాల బండి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల అలంకర ణలతో సిద్ధం చేసిన బోనాల బండికి భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి బోనాల బండి ఊరేగింపును ఆరంభించారు.



## సంచార జాతుల సొంతింటి కల సాకారం.. లబ్ధిదారుల హర్షం



**కోదాడ,ఆగస్టు 9(నినాదం):** కోదాడ: పట్టణంలోని 30వ వార్డులో నివసిస్తున్న సంచార జాతుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఏళ్లుగా ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించి పట్టాలు అందించేందుకు చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఎమ్మెల్యే, కౌన్సిలర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు అందడంతో తమ కుటుంబాలకు స్థిరమైన భరోసా లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.



# చెరువులు, వాగుల ఆక్రమణలు

## వరదలకు అసలు కారణం ఎవరు?

### ప్రకృతి విపత్తా.. మనిషి చేసిన తప్పిదమా?

**వర్షం కురవడం ప్రకృతి సహజం. వర్షపు నీరు ప్రవహించడం కూడా సహజమే. కానీ ఆ నీరు వెళ్లాల్సిన దారులు కనిపించకుండా పోయినప్పుడు మాత్రం వరదలు విపత్తుగా మారతాయి. పట్టణాలు, గ్రామాల్లో ప్రతి వర్షా కాలంలో రోడ్లు జలమయం కావడం, ఇళ్లు నీట మునగడం, రాకపోకలు స్తంభించడం చూస్తూనే ఉన్నాం. దీనికి భారీ వర్షాలే కారణమని చెప్పడం సులభం. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే... వర్షపు నీటికి సహజంగా ఉన్న మార్గాలను మనమే మూసివేశామా?**

చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఒక ప్రాంతానికి సహజమైన నీటి పారుదల వ్యవస్థ. వర్షం పడినప్పుడు నీటిని నిల్వ చేయడం, అదనపు నీటిని మరో ప్రాంతానికి మళ్లించడం వీటి ప్రధాన ఉద్దేశం. ఒకప్పుడు గ్రామాల అభివృద్ధి చెరువుల చుట్టూనే ఉండేది. కానీ కాల క్రమేణా పట్టణీకరణ పెరగడంతో చెరువు శిఖం భూములు, వాగుల పరివాహక ప్రాంతాలు, కాలువల మార్గాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఇళ్ల నిర్మాణం, వ్యాపార సముదాయాలు, రహదారులు, ఇతర నిర్మాణాల కోసం నీటి ప్రవాహ మార్గాలను కుదించడం వల్ల చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షపు నీటికి దారి లేకపోతే అది ఎక్కడికి వెళుతుంది? చివరకు రోడ్లపైకి, ఇళ్లలోకి, పంట పొలాల్లోకి చేరుతుంది. అప్పుడు ప్రకృతిని నిందించడం ఎంతవరకు సమంజసం?

**చెరువు కేవలం నీటి నిల్వ కాదు**

చెరువు అంటే కేవలం సాగునీటి వనరు కాదు. అది ఒక ప్రాంతానికి సహజమైన వరద నియంత్రణ వ్యవస్థ. భారీ వర్షం వచ్చినప్పుడు కొంత నీటిని చెరువు స్వీకరిస్తుంది. చెరువులు ఆక్రమణలకు గురైతే వాటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. ఫలితంగా కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికే చెరువులు నిండిపోయి నీరు బయటకు పొంగే ప్రమాదం పెరుగుతుంది. ఇదే పరిస్థితి వాగుల విషయంలోనూ కనిపిస్తోంది. వాగు ప్రవహించే మార్గంలో నిర్మాణాలు జరిగితే నీరు తన సహజ మార్గాన్ని వదిలి ప్రత్యామ్నాయ మార్గాన్ని వెతుక్కుంటుంది. ఆ ప్రత్యామ్నాయ మార్గం మనిషి నివాస ప్రాంతం అయితే నష్టం తప్పదు.

**బాధ్యత ఎవరిది?**

చెరువులు, వాగుల ఆక్రమణలకు కేవలం ఆక్ర మణదారులనే నిందించడం సరిపోదు. అక్రమ నిర్మాణాలు ఎలా జరిగాయి? అనుమతులు ఎవరు ఇచ్చారు? నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన వ్యవస్థ ఎక్కడ విఫలమైంది? అనే ప్రశ్నలకు కూడా సమాధానం కావాలి. ప్రజలు కూడా బాధ్యత వహించాలి. ప్రభుత్వ భూమి, చెరువు భూమి, వాగు పరిధిలో స్థలం లభిస్తే చాలు నిర్మాణం చేసేయాలనే ఆలోచన ప్రమాదకరం. భవిష్యత్తులో తమ పిల్లలు ఎదుర్కొనే సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి.

**వరదల తర్వాత కాదు.. ముందే చర్యలు**

ప్రతి ఏడాది వర్షాలు వచ్చిన తర్వాత అధికారులు హడావుడిగా కాలువలు శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, నీరు తొలగించడం వంటి తాత్కాలిక చర్యలు చేపడుతున్నారు. ఇవి అవసరమే. కానీ శాశ్వత పరిష్కారం కాదు.

ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు, వాగులు, కాలువల పూర్తి మ్యాపింగ్ చేయాలి. వాటి అసలు హద్దులను గుర్తించి, ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించాలి. వర్షపు నీరు వెళ్లే సహజ మార్గాలను పునరుద్ధరించాలి. చెరువుల పూడిక తీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంతేకాదు.. కొత్తగా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే సమయంలో భవిష్యత్తులో వర్షపు నీటి ప్రవాహంపై ప్రభావం ఏమిటన్నది తప్పనిసరిగా పరిశీలించాలి. అభివృద్ధి అవసరమే కానీ, ప్రకృతి మార్గాలను ధ్వంసం చేసి చేసే అభివృద్ధి చివరకు విధ్వంసానికే దారితీస్తుంది.

**ప్రకృతిని నిందించే ముందు మనల్ని మనం ప్రశ్నించుకోవాలి**

వాతావరణ మార్పుల కారణంగా భారీ వర్షాలు పెరగవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు భవిష్యత్తులో మరింత పెరగవచ్చు. ఈ వాస్తవాన్ని అంగీకరించి పట్టణ ప్రణాళికలను మార్చుకోవాలి.వరదలు వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం కంటే వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వానికి తక్కువ ఖర్చుతో కూడిన, ప్రజలకు సురక్షితమైన మార్గం. చెరువులు, వాగులు, కాలువలను కాపాడటం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం కాదు.. మన పట్టణాలను, మన గ్రామాలను, మన భవిష్యత్తును కాపాడటం. అందుకే ఇకనైనా ప్రతి భారీ వర్షం తర్వాత "ఇంత వర్షం ఎప్పుడూ పడలేదు" అని చెప్పడం కాకుండా... "వర్షపు నీరు వెళ్లాల్సిన దారిని మనం ఎందుకు కాపాడుకోలేకపోయాం?" అని ప్రశ్నించుకోవాలి.

వరదలకు వర్షం కారణం కావచ్చు.. కానీ వరద నష్టానికి మన నిర్లక్ష్యం కారణం కాకూడదు.



ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170

# "అరణ్య హృదయ స్పందన-సింహగర్జన"

**ఆగస్టు 10... ప్రపంచ సింహాల దినోత్సవం**



**ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం సింహాల తగ్గుతున్న జనాభాపై ప్రపంచ దృష్టిని సారించడం, వాటి నివాస ప్రదేశాలను కాపాడటం, అక్రమ వేటను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన పెంచడం. సింహాలు ఒకప్పుడు యూరప్ దక్షిణ భాగం, మధ్య ప్రాచ్యం, ఆసియా, ఆఫ్రికా ఖండాల విస్తార ప్రాంతాల్లో సంచరించేవి. 10,000 సంవత్సరాల క్రితం సింహాల విస్తృతి ప్రపంచంలో అతి విస్తారమైనదిగా ఉండేది. కానీ మానవ జనాభా పెరుగుదల, భూభాగ ఆక్రమణ,**

**ప్రపంచ సింహాల దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. అరణ్యానికి రాజుగానే కాక శౌర్యం, ధైర్యం, మహోన్నతానికి ప్రతీకగా నిలిచిన సింహాన్ని రక్షించాలనే సంకల్పాన్ని గుర్తుచేసే ఈ దినోత్సవం 2013లో నేషనల్ జియోగ్రాఫిక్ అన్వేషకులు డెరెక్ జౌబర్ట్ మరియు బేవర్లీ జౌబర్ట్ ప్రారంభించిన “బిగ్ క్యాట్ ఇనిషియేటివ్”లో భాగంగా ఆవిర్భవించింది.**

**వేట, పర్యావరణ మార్పుల కారణంగా అవి క్రమంగా తగ్గిపోతూ, నేటికి కేవలం ఆఫ్రికా సబ్ సహారా ప్రాంతాలు, భారత దేశంలోని గుజరాత్ రాష్ట్ర గిర్ అరణ్యం, కొన్ని రక్షిత ప్రాంతాల్లో మాత్రమే మిగిలాయి.**

గత 100 సంవత్సరాల్లో సింహాల నివాస భూభాగం 90% వరకు నష్టపోగా, గత 20 ఏళ్లలో సింహాల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా సుమారు 40% తగ్గిపోయింది. 2023 నాటికి ఆఫ్రికాలో సుమారు 20,000 సింహాలు మాత్రమే మిగిలి ఉండగా, ఆసియా సింహాలు కేవలం గిర్ అరణ్యంలో 675 మాత్రమే ఉన్నాయని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. సింహాల పుట్టినపుడు జీవించే అవకాశం కేవలం 50% మాత్రమే ఉండటం, వాటి రక్షణను మరింత క్లిష్టం చేస్తోంది. ఈ క్షీణతకు ప్రధాన కారణాలు నివాస ప్రదేశాల నష్టం, మానవ-వన్యప్రాణి ఘర్షణ, అక్రమ వేట, ఆహార కొరత, పశువుల ద్వారా వ్యాపించే రిండర్ పెస్ట్, డిస్టెంపర్ వంటి వ్యాధులు. వ్యవసాయం, పట్టణీకరణ, గనుల తవ్వకం కారణంగా పచ్చిక మైదానాలు, అటవీ ప్రాంతాలు తగ్గిపోవడం సింహాల సంచారానికి అడ్డంకి అయింది. పశువులను దాడి చేసినందుకు గ్రామస్థులు సింహాలను చంపడం మానవ-సింహ ఘర్షణలను పెంచింది. చర్మం, ఎముకలు, గోర్లు కోసం జరుగుతున్న అక్రమ వేట సింహాల ప్రాణాలకు భయంకర ముప్పుగా మారింది.

సింహం పర్యావరణ సమతుల్యంలో కీలక పాత్ర పోషించే “కీ స్టోన్ స్పీసీస్”. ఆహార శృంఖలలో అగ్రస్థానంలో ఉండి మృగాల సంఖ్యను నియంత్రించడం ద్వారా పచ్చిక మైదానాలు, అటవీ వ్యవస్థలు సమతుల్యంగా ఉంచుతుంది. సింహాల సంఖ్య తగ్గిపోతే ఈ సమతుల్యం కూలిపోవడంతో పర్యావరణ సంక్షోభం తలెత్తుతుంది. సింహం కేవలం ఒక జంతువు మాత్రమే కాదు, మానవ నాగరికతలో అపూర్వమైన సాంస్కృతిక స్థానం కలిగిన ప్రతీక. భారతీయ సంస్కృతిలో విష్ణువు నరసింహావతారం ధర్మ రక్షణకు చిహ్నం. దుర్గాదేవి సింహ వాహనంగా శక్తి, ధైర్యానికి ప్రతీక. అశోక స్తంభం లోని నాలుగు సింహాల శిల్పం భారత జాతీయ చిహ్నంగా సత్యం, ఏకత్వం, శక్తిని ప్రతిబింబిస్తుంది. కాకతీయుల రామప్ప ఆలయం, హంపి శిల్పాలు, ఖజురాహో గోపురాలు, ఇతర శిల్పకళా కృతుల్లో సింహం శౌర్య చిహ్నంగా అంకితమై ఉంది.

సింహాల రక్షణ కోసం అనేక దేశాలు, సంస్థలు కృషి చేస్తున్నాయి. భారత దేశంలో 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద గిర్ సింహాల రక్షణ కఠినంగా అమలు అవుతోంది. గుజరాత్ ప్రభుత్వం పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు, అగ్ని నియంత్రణ, నీటి వనరుల అభివృద్ధి వంటి చర్యలు చేపడుతోంది. ఆఫ్రికాలో లయన్ రికవరీ ఫండ్, బోర్న్ ఫ్రీ ఫౌండేషన్, పాంథెరా వంటి సంస్థలు నివాస ప్రదేశాల పునరుద్ధరణ, అక్రమ వేట నిరోధం, స్థానిక సమాజాల భాగస్వామ్యం పెంపు కోసం కృషి చేస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో CITES కింద సింహ భాగాల వాణిజ్య నియంత్రణ, IUCN “Vulnerable” జాబితాలో చేర్చడం వంటి చర్యలు చేపట్ట బడ్డాయి. పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక గ్రామస్తులకు సింహాల రక్షణతో ఉపాధి కల్పించడం, మానవ-సింహ ఘర్షణలను తగ్గించడంలో సహకరిస్తోంది.

సింహాల గర్జన భవిష్యత్తులోనూ అరణ్యాలను నింపాలంటే ప్రభుత్వాలు, పర్యావరణ సంస్థలు, శాస్త్రవేత్తలు, స్థానిక సమాజాలు, ప్రతి పౌరుడు సమన్వయంతో పనిచేయాలి. సింహాన్ని రక్షించడం అంటే కేవలం ఒక జాతిని కాపాడటం కాదు—భూమి పర్యావరణ సమతుల్యాన్ని, మానవ నాగరికత గౌరవాన్ని, భవిష్యత్తు తరాల జీవనాధారాన్ని కాపాడటం. సింహం గర్జన నిలిస్తే అది కేవలం అరణ్యపు నిశ్శబ్దం మాత్రమే కాదు, ప్రకృతి గుండె చప్పుడే ఆగిపోవడం. అందువల్ల ప్రపంచ సింహాల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చేయవలసింది ఒక్కటే—సింహాన్ని, దాని నివాసాన్ని, దాని గౌరవాన్ని రక్షించడం మన అందరి బాధ్యత.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

# ఇంధన భద్రతకు బయోఫ్యుయల్స్ ఊతం

## (10 ఆగష్టు “ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం” సందర్భంగా)

బయోఫ్యుయల్’ లేదా ‘జీవ ఇంధనం’ అనే పదం ‘బయోమాస్’ నుంచి ఆవిర్భవించింది. జంతు వ్యర్థాలు, వ్యవసాయ అవశేషాలు, మొక్కలు, ఆల్గేలతో పాటు పునరుత్పాదక జీవ వనరుల నుండి ఉత్పత్తి చేసిన ఇంధనాలను “బయో ఫ్యుయల్స్” లేదా “జీవ ఇంధనాలు” అంటాం. సౌర, పవన, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సవాళ్లకు సరైన సమాధానంగా జీవ ఇంధనాలు పరిష్కారాలను అందిస్తున్నాయి. జీవ ఇంధనాల్లో ముఖ్యమైనదిగా ‘బయోడిజిల్’ను గుర్తిస్తున్నారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వులు వంటి పునరుత్పాదక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన ద్రవ ఇంధనమే బయోడిజిల్ అని పిలువబడుతున్నది. పెట్రోల్ లేదా డిజిల్ లాంటి శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బయోడిజిల్ వాడబడుతున్నది. చక్కెర, స్టార్చ్, కూరగాయల నూనె, ఆల్గల్ బయోఫ్యుయల్, బయోబ్యుటనాల్, వుడ్ – పెల్లెట్ ఫ్యుయల్, జంతువుల కొవ్వుల లాంటి ఆహార వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన బయో ఇంధనాల్లో బయోడిజిల్, బయో ఇథనాల్ (ఆల్కహాల్), బయోగ్యాస్, బయోహైడ్రోజన్, కూరగాయల నూనె, బయోఈథర్, బయోమాస్ లాంటివి వస్తాయి. జీవ ఇంధనాల ప్రాధాన్యం పట్ల అవగాహన కలిగించడానికి ప్రతి ఏటా 10 ఆగస్టు రోజు “ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం (వరల్డ్ బయోఫ్యుయల్ డే)” పాటించడం ఆనవాయితీగా మారింది.

**బయోఫ్యుయల్స్ తయారీ కేంద్రంగా యూఎస్:**

నేడు అమెరికా అతి పెద్ద బయో ఇంధన ఉత్పత్తిదారుగా నిలుస్తున్నది. బయో ఇంధనాలకు భారతదేశంలో ఆశాజనకమైన ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. వాతావరణ ప్రతికూల మార్పులు, హరిత గృహ వాయు ఉద్గారకాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాలకు తగిన ప్రత్యామ్నాయంగా



బయోఫ్యుయల్స్ నిలుస్తున్నాయి. జీవ ఇంధనాలను రవాణా, హీటింగ్, విద్యుత్తు ఉత్పత్తులకు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ లేదా పరిశ్రమల వ్యర్థాలు, వ్యాపారాలు, మునిసిపాలిటీల నుంచి ఉత్పన్నం అవుతున్న సేంద్రీయ వ్యర్థాల నుంచి బయో ఇంధనాలను తయారు చేయడం వల్ల వాతావరణ సానుకూల మార్పులకు కూడా అవకాశం ఉంటుంది. శిలాజ ఇంధనాలతో పోల్చితే పర్యావరణ హిత ప్రత్యామ్నాయ ఇంధనాలుగా జీవ ఇంధనాలను వాడకం క్రమంగా పెరుగుతోంది.

**పలు రకాల జీవ ఇంధనాలు - ప్రధాన ప్రయోజనాలు:**


సాంప్రదాయ బయో ఫ్యుయల్స్ వనరులుగా చక్కెర, కూరగాయల నూనెలు, జంతు కొవ్వులు వాడడం అనాదిగా జరుగుతున్నది. మొదటి తరం బయోఫ్యుయల్స్‌గా బయోడిజిల్, వెజిటెబుల్ ఆయిల్, బయోమాస్ వినియోగం జరుగుతున్నది. రెండవ తరం బయోఫ్యుయల్స్‌గా వ్యవసాయ లేదా ఇతర వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న ఇథనాల్, బయోడిజిల్ లాంటివి వాడబడుతున్నాయి. మూడవ తరం బయో ఫ్యుయల్స్‌లో ఆల్గేల నుంచి తయారు చేసే బ్యుటనాల్, నాలుగవ తరంలో జెనెటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో తయారు చేసే జీవ ఇంధనాలు వస్తాయి. జీవ ఇంధనాలను రవాణా, విద్యుత్తు ఉత్పత్తి, హీటింగ్ (వుడ్ పెలెట్స్), పరిశ్రమలు, ఏవియోషన్(బయో జెట్ ఫ్యుయల్), వ్యవసాయం (బయో మాస్), సముద్ర రవాణా (బయో డిజిల్/ఇథనాల్) లాంటి రంగాలు వినియోగిస్తున్నాయి. పునరుత్పాదక, కార్బన్ లేదా గ్రీన్ హౌజ్ వాయు ఉద్గార రహిత, శక్తి భద్రత కలిగిన, వ్యర్థాల వినియోగం, ఉద్యోగ కల్పన, అందుబాటులో వనరులు, ఆర్థికాభివృద్ధి లాంటి పలు ప్రయోజనాలను కల్పిస్తున్న జీవ ఇంధనాలను ప్రోత్సహించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించాలి.

శిలాజ ఇంధనాలతో పోల్చితే వాతావరణ సానుకూల జీవ ఇంధనాల ఉత్పత్తి పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకోవలసి ఉన్నది. తరగని ఇంధన వనరులతో పాటు బయో ఫ్యుయల్స్ వాడకాన్ని, ఉత్పత్తులను పెద్ద ఎత్తున చేపట్టవలసి ఉన్నది వ్యవసాయ వ్యర్థాలను సాగు క్షేత్రాల్లో కాల్చడానికి బదులుగా బయో ఫ్యుయల్స్ తయారీలకు వినియోగించడం సముచితంగా ఉంటుందని గమనిద్దాం, భారత్‌లో కూడా పెద్ద ఎత్తున జీవ ఇంధనాలను ఉత్పత్తి చేద్దాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700047

# పిల్లల ఆరోగ్య రక్షణకు సమష్టి యజ్ఞం... జాతీయ నులిపురుగుల నిర్మూలనం

**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 10న దేశ వ్యాప్తంగా పాటించబడే ఒక సమగ్ర ఆరోగ్య యజ్ఞం. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రణాళిక మాత్రమే కాదు, భవిష్యత్ తరాల ఆరోగ్య భద్రతకు పునాది వేసే జాతీయ సంకల్పం. పేగుల్లో నివసించే నులి పురుగులు లేదా పరాన్న జీవులు పిల్లల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ప్రధాన కారణాలలో ఒకటి. కలుషితమైన నీరు, పరిశుభ్రత లేని ఆహారం, మట్టి ద్వారా ఇవి పిల్లల శరీరంలోకి ప్రవేశించి, ఎదుగుదలకు కావలసిన పోషకాలను తినేసి బలహీనత, పోషకాహార లోపం, రక్త హీనత వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తాయి.**



గుండ్రటి పురుగులు, కొక్కెం పురుగులు, చాబుకపు పురుగులు భారతదేశంలో ఎక్కువగా కనిపించే రకాలుగా గుర్తించబడ్డాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.5 బిలియన్ మంది నులి పురుగుల బారిన పడ్డారు. ఇందులో పెద్ద భాగం 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలే. భారతదేశంలో 2022 నాటికి సుమారు 22 కోట్ల పిల్లలు నులి పురుగుల ప్రభావానికి లోనవుతుండగా, వీరిలో 70 శాతం గ్రామీణ ప్రాంతాల వారే. ఈ సమస్యను నిర్మూలించేందుకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2015లో జాతీయ స్థాయిలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10, ఆగస్టు 10 తేదీల్లో రెండు విడతలుగా ఈ కార్యక్రమం అమలవుతోంది. ఆల్బెండజోల్ అనే సురక్షితమైన మందును పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఉచితంగా అందిస్తున్నారు. 2023లో మాత్రమే సుమారు 26.3 కోట్ల పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయ బడ్డాయి, ఇది లక్ష్య జనాభాలో 94 శాతం కవరేజీగా గుర్తించ బడింది.

నులి పురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల లోపం, బరువు తగ్గడం, మానసిక అలసట, పాఠశాల హాజరు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఒక అధ్యయనం ప్రకారం, నులి పురుగుల బారినపడ్డ పిల్లల్లో విద్యా సంబంధ పనితీరు సగటున 20 శాతం వరకు పడిపోతుంది. కాబట్టి ఈ సమస్యను నిర్మూలించడం విద్యా అభివృద్ధి, శారీరక–మానసిక శ్రేయస్సు, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కీలకం.

నులి పురుగుల నిర్మూలనతో పాటు, నులి పురుగుల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధుల నియంత్రణకూ ఇది పరోక్షంగా తోడ్పడుతుంది. 1953లో ప్రారంభమైన జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమం, తరువాతి దశల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సమగ్ర దోమ నియంత్రణ చర్యలు ఈ దిశగా పెద్ద మార్పు తీసుకు వచ్చాయి. గత పది సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా మలేరియా కేసులు 85 శాతం తగ్గాయి. అయినప్పటికీ డెంగ్యూ, చికున్ గున్యా వంటి వైరల్ వ్యాధులు పట్టణాల్లో ఇంకా విస్తృతంగా ఉన్నాయి. కాబట్టి నీటి నిల్వలను తొలగించడం, మురుగు నీటి కాలువలు, గుంతలను శుభ్రపరచడం, నిల్వ నీటిలో లార్వా తినే చేపలను వదలడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన రసాయనాలతో పిచికారీ చేయడం, దోమ తెరలు, దోమల నివారణ క్రీములు ఉపయోగించడం వంటి చర్యలు నిరంతరంగా అమలవ్వాలి.

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రతి కుటుంబం పరిశుభ్రతను జీవన విధానంగా అలవర్చు కోవాలి. తాగే నీరు మరిగించి తాగడం, ఆహారం తినే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవడం, పండ్లు–కూర గాయలను శుభ్రంగా కడిగి తినడం, కాలుష్యం ఉన్న ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవక పోవడం వంటి అలవాట్లు నులి పురుగుల వ్యాప్తిని గణనీయంగా తగ్గిస్తాయి. అదేవిధంగా ప్రతి వారం ఒకరోజు “డ్రై డే” పాటించి నిల్వ నీటిని తొలగించడం, పాఠశాలలు–కాలనీల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం, ఆరోగ్య సిబ్బందికి సహకరించడం ప్రజల బాధ్యత.

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఒక రోజు జరిపే కార్యక్రమం మాత్రమే కాదు; ఇది నిరంతర ఆరోగ్య పోరాటం. పిల్లల ఆరోగ్యం మెరుగు పడితేనే దేశం భవిష్యత్తు బలపడుతుంది. చిన్న పరిశుభ్రత అలవాట్లు, సకాలంలో ఔషధం వాడకం, సామూహిక సహకారం కలిసివస్తే నులి పురుగులను నిర్మూలించడం సాధ్యమే. ఆరోగ్యవంతమైన పిల్లలు, శక్తివంతమైన యువత తోనే దేశం నిజమైన అభివృద్ధి మార్గంలో పయనిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

## వర్షాకాలంలో
# ఏం తిన్నా అరగట్లేదా...



మన శరీర రోగనిరోధక శక్తిలో సుమారు 70% నుంచి 80% వరకు నేరుగా జీర్ణవ్యవస్థతో ముడిపడి ఉంటుంది. మీ పేగు ఆరోగ్యంగా ఉన్నప్పుడు, శరీరం వ్యాధులతో మెరుగ్గా పోరాడగలదు. మన పేగులోని మంచి బ్యాక్టీరియా హానికరమైన సూక్ష్మజీవులతో పోరాడటానికి సాయపడుతుంది. మనం సరిగ్గా నిద్రపోనప్పుడు, ఒత్తిడికి గురైనప్పుడు, అనారోగ్య కరమైన ఆహారాలు తిన్నప్పుడు, లేదా అధికంగా యాంటీబయాటిక్స్ తీసుకున్నప్పుడు, మన పేగుల్లోని బ్యాక్టీరియాకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల మన పేగు బలహీనపడి, ఇన్ఫెక్షన్లతో పోరాడలేని స్థితికి చేరుకుంటుంది. వర్షాకాలంలో మన జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో చాలా మంది ఈ సీజన్‌లో జీర్ణ సమస్యల్ని ఎదుర్కొంటారు. ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ ఉన్నవారికి వర్షాకాలంలో సమస్యలు తీవ్రమవుతుంటాయి. వర్షాకాలం నేరుగా కారణం కానప్పటికీ, ఈ సీజన్ వల్ల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో వచ్చే మార్పులు ఈ సమస్యను ప్రేరేపిస్తాయి. జీర్ణశయాంతర పేగులకు సంబంధించిన ఒక రుగ్మత. ఇందులో మెదడు, పేగుల మధ్య అనుసంధానం సున్నితంగా మారడం వల్ల, కొద్దిపాటి మార్పులకు కూడా జీర్ణ వ్యవస్థ తీవ్రంగా స్పందిస్తుంది. వర్షాకాలంలో ఇలా ఎందుకు జరుగుతుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి (సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ & థెరప్యూటిక్ ఎండోస్కోపిస్ట్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్) పూర్తి వివరాలు అందించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

**తక్కువగా నీరు తాగడం:** వర్షాకాలంలో దాహం వేయకపోవడం వల్ల చాలామంది తక్కువ నీరు తాగుతారు. చిన్నపాటి డీహైడ్రేషన్ ఉన్నా కూడా అది మలబద్ధకం, కడుపు ఉబ్బరం, జీర్ణక్రియ నెమ్మదించడం వంటి సమస్యలకు దారితీస్తుంది.

**ఆహారపు అలవాట్లలో మార్పులు:** ఈ వాతావరణంలో నూనెలో వేయించిన ఫ్రైడ్ స్నాక్స్, టీ, కాఫీ, బయటి ఆహారం ఎక్కువగా తింటారు. పండ్లు, పీచు పదార్థాలు (ఫైబర్) ఉన్న ఆహారం తగ్గించేస్తారు. ఇది పొత్తికడుపు నొప్పి, విరేచనాలు లేదా మలబద్ధకానికి కారణమవుతుంది.

**కలుషిత నీరు, ఆహారం:** వర్షాకాలంలో నీరు, ఆహారం కలుషితమయ్యే ముప్పు ఎక్కువగా ఉంటుంది. వైరల్ గ్యాస్ట్రోఎంటరైటిస్, ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు ఈ సమయంలో త్వరగా వ్యాపిస్తాయి. ఇన్‌ఫెక్షన్ తగ్గిన తర్వాత కూడా పేగులలో సున్నితత్వం మిగిలిపోయి లక్షణాలు ఎక్కువ రోజులు వేధిస్తాయి.

**అస్తవ్యస్తమైన జీవనశైలి:** వేళకు తినకపోవడం, సరిగ్గా నిద్రపోకపోవడం, పెరిగే మానసిక ఒత్తిడి కూడా గట్-బ్రెయిన్ కనెక్షన్‌ను దెబ్బతీసి సమస్యను తీవ్రం చేస్తాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

దాహం వేయకపోయినా సరిపడా నీరు తాగుతూ ఉండాలి.

తాజాగా ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

నూనె పదార్థాలు, వేపుళ్లు, బయటి ఆహారం పూర్తిగా నివారించాలి.

క్రమం తప్పకుండా వేళకు భోజనం చేయాలి.

యోగా, ధ్యానం, శారీరక వ్యాయామం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నిద్రపోవాలి.

**ఎప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి?**

తరచూ తీవ్రమైన పొత్తికడుపు నొప్పి

విరేచనాలు/మలబద్ధకం

కడుపు ఉబ్బరం ఉన్నప్పుడు లేదా బరువు తగ్గడం

మలంలో రక్తం పడటం

తరచూ వాంతులు అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలిపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, డయాబెటిస్ లేదా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. వీరికి కడుపు ఇన్ఫెక్షన్ల వల్ల తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వీరికి మూత్రవిసర్జన తగ్గడం, తల తిరగడం లేదా గందరగోళం వంటి సమస్యలు ఎదురైతే, వారు వైద్యుడిని సంప్రదించాలి.

ముఖ్యమైన విషయాలు

**డైట్ పై దృష్టి పెట్టండి:** వర్షాకాలంలో గ్యాస్, ఉబ్బరం కలిగించే ఆహారాలు (ఉల్లిపాయలు, వెల్లుల్లి, క్యాబేజీ, క్యాలిఫ్లవర్, ఆర్టిఫిషియల్ స్వీట్నర్లు) తగ్గించాలి.

వెచ్చని, సులభంగా అరిగే ఆహారం: చల్లటి ఆహారాలకు దూరంగా ఉండి, వేడివేడిగా ఉండే సూప్‌లు, కిచిడీ, మజ్జిగ వంటి తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి.

**హెర్బల్ టీలు:** రోజులో 2-3 సార్లు కాఫీ/టీ తాగే అలవాటు ఉంటే దాని స్థానంలో అల్లం టీ, వాము నీళు లేదా పుదీనా టీ వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది.

**ప్రొబయోటిక్స్ :** పేగుల్లో మంచి బ్యాక్టీరియాని పెంచడానికి ఇంట్లో తోడుపెట్టిన తాజా పెరుగు లేదా మజ్జిగ రోజూ తీసుకోవడం చాలా మంచిది.

# ఆకుకూరలు, పండ్లు సరిగ్గా కడగకపోతే కడుపులోకి 'సైక్లోస్పోరా'

**సోకితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా?**



**మీరు బయట నుంచి తెచ్చిన కూరగాయల్ని, పండ్లను బాగా శుభ్రం చేస్తున్నారా? కూరగాయలు కట్ చేసిన బోర్డుల్ని సరిగ్గా క్లీన్ చేస్తున్నారా? బాత్రూమ్ వెళ్లి వచ్చిన తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుంటున్నారా? ఈ పనులన్నీ సరిగ్గా చేయకపోతే సైక్లోస్పోరా అనే వ్యాధి ముప్పు పెరుగుతుంది. అసలు సైక్లోస్పోరా అంటే ఏంటి, ఇది ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి అన్న పూర్తి వివరాలు తెలుసుకుందాం.**

సైక్లోస్పోరా ఇప్పుడు అమెరికాను వణికిస్తోంది. యూఎస్ వ్యాప్తంగా 11 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. సైక్లోస్పోరా అనేది 'సైక్లోస్పోరా కయేటనెన్సిస్' అనే అతి సూక్ష్మమైన పరాన్నజీవి. ఇది చిన్నపేగును ఆశ్రయించి సైక్లో స్పోరియాసిస్ అనే వ్యాధిని కలిగిస్తుంది. కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం ద్వారా ఈ పరాన్నజీవి శరీరం లోపలికి చేరుతుంది. పేగుల్లో చేరాక ఇది వేగంగా పెరిగి వాపు, మంట ను కలిగిస్తుంది. దీనివల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతిం టుంది. వర్షాకాలంలో దీని ముప్పు ఎక్కువగా ఉంటుంది. సరైన చికిత్స తీసుకోకపోతే ఈ ఇన్ఫెక్షన్ కొన్ని రోజుల నుంచి వారాల పాటు వేధిస్తుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు కోలుకున్నప్పటికీ, చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఇది కాస్త తీవ్రంగా మారవచ్చు. సైక్లోస్పోరా రావడానికి కారణాలు, ఈ ఇన్ఫెక్షన్ ఒకరి నుంచి మరొకరికి నేరుగా సోకుతుందా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న పూర్తి వివరాలు గురించి డాక్టర్ అనుపమ ఎన్. కె. (సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆస్టర్ సిఎంఐ హాస్పిటల్, బెంగళూరు) అందించారు. రోగి మలం ద్వారా ఈ పరాన్నజీవి బయటకు వచ్చాక, వాతావరణంలో (గాలి, నీరు, నేలలో) కొన్ని రోజుల నుంచి వారాల సమయం గడిపిన తర్వాత మాత్రమే ఇతరులకు సోకే శక్తిని సాధిస్తుంది. కాబట్టి రోగిని తాకడం వల్ల తక్షణమే ఇది వ్యాపించదు. అయితే పారిశుధ్యం సరిగ్గా లేకపోతే నీరు, ఆహారం కలుషితమై పరోక్షంగా సోకే ప్రమాదం ఉంది.

**సైక్లోస్పోరా ఇన్ఫెక్షన్ ముఖ్య లక్షణాలు ఏంటి?**

ప్రధాన లక్షణం: పదే పదే నీళ్ల విరేచనాలు కావడం. ఇది కొన్ని వారాల పాటు రావడం, తగ్గడం జరుగుతుంది.

**ఇతర లక్షణాలు:** పొత్తికడుపు పట్టుకుపోవడం /నొప్పి, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు, ఆకలి మందగించడం, నీరసం, తేలికపాటి జ్వరం, గ్యాస్ పెరగడం, బరువు తగ్గడం.

సమయం: పరాన్నజీవి శరీరంలోకి ప్రవేశించిన దాదాపు ఒక వారం తర్వాత లక్షణాలు బయటపడతాయి.

**వైద్యుడిని వెంటనే ఎప్పుడు సంప్రదించాలి?**

కింది పరిస్థితులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను కలవాలి. విరేచనాలు 2 నుంచి 3 రోజుల కంటే ఎక్కువ కాలం ఉంటే.

**డీహైడ్రేషన్ లక్షణాలు:** తీవ్రమైన దాహం, మైకం రావడం, నోరు ఎండిపోవడం, మూత్రం తగ్గిపోవడం. నిరంతర వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పి, మలంలో రక్తం పడటం, ఎక్కువ జ్వరం లేదా వేగంగా బరువు తగ్గడం. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రారంభంలోనే వైద్య సాయం పొందడం మంచిది.

ఇంట్లో పాటించాల్సిన నివారణ చర్యలు

**ఆహార పరిశుభ్రత:** పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను తినే ముందు లేదా వండే ముందు పారే పరిశుభ్రమైన నీటిలో బాగా కడగాలి. సురక్షిత నీరు: కాచి చల్లార్చిన నీటిని లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి.

**చేతుల శుభ్రత:** ఆహారం తినేముందు, వండేముందు, బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

**కిచెన్ పరిశుభ్రత:** కటింగ్ బోర్డులు, పాత్రలు, వంటగది ఉపరితలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.


**సైక్లోస్పోరా గురించి ముఖ్యమైన విషయాలు**

**యాంటీబయాటిక్ చికిత్స:** సాధారణ విరేచనాల మందులు ఈ పరాన్నజీవిపై పనిచేయవు. వైద్యులు మల పరీక్ష చేసి 'సైక్లోస్పోరా' అని నిర్ధారించాక, నిర్దిష్టమైన యాంటీబయాటిక్స్ సూచిస్తారు.

**క్లోరిన్ నిరోధకత:** సాధారణ నీటి శుద్ధి ప్రక్రియల్లో ఉపయోగించే క్లోరిన్‌ను కూడా ఈ పరాన్నజీవి తట్టుకోగలదు. అందుకే నీటిని బాగా కాచడంలేదా మైక్రాన్ ఫిల్టర్లను ఉపయోగించడం సురక్షితం.

**వర్షాకాలంలో జాగ్రత్త:** పచ్చి సలాడ్లు, బయట విక్రయించే పండ్ల రసాలు వర్షాకాలంలో తీసుకోవడం తగ్గించాలి.

# చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటానికి కారణాలు



తెల్ల జుట్టు రాకుండా కాపాడే చిట్కాలు, జాగ్రత్త లేంటో తెలుసుకోండి ఈ రోజుల్లో చాలా మంది జుట్టు నెరిసే సమస్యతో బాధపడుతున్నారు. సాధారణంగా తెల్ల జుట్టు వృద్ధాప్యానికి సంకేతం. కానీ, చాలా మంది చిన్న వయసు లోనే తెల్ల జుట్టు సమస్యతో సఫర్ అవుతున్నారు. నిండా ముప్పై ఏళ్లునిండకముందే తల మొత్తం తెల్ల జుట్టుతో నిండిపోతుంది. తెల్ల జుట్టు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. జన్యులో పాలు, ఒత్తిడి, విటమిన్ బి12 లోపం, పోషకాహార లోపం వంటి ప్రధాన కారణాలు ఉన్నాయి. చిన్న వయసులోనే తెల్ల జుట్టు రావడంతో చాలా మంది యువత ఆందోళన చెందుతు న్నారు. ఈ సమస్యకు పాటించాల్సిన చిట్కాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డెర్మటాలజిస్ట్ డాక్టర్ సూర్య ఎస్ తెలిపారు. జుట్టు చిన్న వయసులోనే తెల్లబడటం అనేది ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. నిండా ముప్పై ఏళ్లు నిండకముందే తెల్ల జుట్టుతో బాధపడుతున్నారు. ఇందుకు వంశపారంపార్యం, పోషకాహార లోపం, ఒత్తిడి, జీవనశైలి అలవాట్లు వంటి కారణాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నా యని డాక్టర్ సూర్య ఎస్, కన్సల్టెంట్ - డెర్మటాలజీ (స్పార్ష్ హాస్పిటల్, హెన్నూర్ రోడ్, బెంగళూరు) తెలిపారు. ఇక, తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్ నుంచి నేచురల్ రెమిడీస్ వరకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా సరైన ఫలితం ఉండదు. చిన్న వయసులోనే జుట్టు తెల్లపడటానికి కారణాలు, తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు గురించి డాక్టర్ సూర్య ఎస్ తెలిపారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసు కుందాం.

ఈ రోజుల్లో జుట్టు నెరవడం చాలా సాధారణం అయిపోతోంది. 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల యువత తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్య వృద్ధాప్యం వల్ల మాత్రమే కాదు. ఒత్తిడి, జీవనశైలి అలవాట్లు సరిగా లేకపోవడం, జన్యు లోపం, పోషకాహార లోపం వల్ల కూడా వస్తుంది.? చిన్న వయసులోనే తెల్ల జుట్టు బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**చిన్న వయసులోనే జుట్టు ఎందుకు తెల్లబడుతుంది?**

మన జుట్టుకు మెలనిన్ అనే పిగ్మెంట్ రంగు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మెలనిన్ ఉత్పత్తి తగ్గినప్పుడు జుట్టు తెల్లగా మారుతుంది.

**దీనికి ప్రధాన కారణాలు:**

**వంశపారంపర్యం :** మీ ఇంట్లో తల్లిదండ్రులకు లేదా ఇంట్లో ఎవరికైనా చిన్న వయసులోనే జుట్టు తెల్లబడితే, మీకు కూడా అలా జరిగే అవకాశం ఉంది.

**పోషకాహార లోపం:** శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందకపోవడం వల్ల కూడా చిన్న వయసులోనే తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంటుంది. **ఒత్తిడి:** ఈ రోజుల్లో చాలా మంది వర్క్‌లైఫ్‌స్టైల్, చదువుల కారణంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. విపరీతమైన పని ఒత్తిడి లేదా మానసిక ఆందోళన వల్ల శరీరంలోని కణాలు దెబ్బతిని జుట్టు రంగు మారుతుంది.

ఇతర అనారోగ్య సమస్యలు: థైరాయిడ్ సమస్యలు లేదా రోగనిరోధక శక్తికి సంబంధించిన సమస్యలు కూడా జుట్టు తెల్లపడటానికి కారణాలు.

## యూపీఐ ఛార్జీల
# బాదుడుకు కేంద్రం ఓకే!..




**యూపీఐ పేమెంట్లు చేసేందుకు ఇప్పుడు ఎక్కువ మంది ఫోన్ పే, రేజర్ పే వంటి యాప్స్ ఉపయోగిస్తున్నారు. నిత్యం కోట్లలోనే ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. అయితే, రూ. 2000 మించి చేసే యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధిస్తాన్న వార్తలు వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో ఫోన్ పే, రేజర్ పే అధినేతల నుంచి కీలక ప్రకటన వచ్చింది. మరి వారు ఏం చెప్పారో ఇప్పుడు తెలుసుకుందాం.**

మీరు ఫోన్ పే, రేజర్ పే యూపీఐ యాప్స్ ఉపయోగిస్తున్నారా? రూ. 2000 మించి చేసే యూపీఐ ట్రాన్సాక్షన్లకు ఇక నుంచి ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన చెందుతు న్నారా? అయితే ఇది మీకోసమే. యూపీఐ వాడే ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే కీలక ప్రకటన వెలువడింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు సాధారణ వినియోగదారులకు ఎప్పటికీ ఉచితంగానే ఉంటాయని డిజిటల్ చెల్లింపుల దిగ్గజాలు ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవూవ), రేజర్ పే అధినేతలు స్పష్టం చేశారు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

ఇటీవల పార్లమెంట్‌లో టాక్సేషన్ అండ్ అదరా లాస్ సవరణ బిల్లు 2026కు లోక్‌సభ ఆమోదించడం ద్వారా డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు విధించేందుకు మార్గం సుమగమైమట్లయింది. దీనిపై దేశవ్యాప్తంగా యూపీఐ ట్రాన్సాక్షన్లకు ఛార్జీలు వసూలు చేస్తారా? అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఫోన్ పే, రేజర్ పే అధినేతలు సోషల్ మీడియా వేదికలుగా స్పందించారు.

'యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపే ఏ ఒక్క సామాన్య వినియోగదారుడి నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరు. వినియోగదారులకు యూపీఐ ఉచితంగానే ఉంటుంది'- అని ఫోన్ పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు.

'సాధారణ ప్రజలు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలను కాపాడడం చాలా అవసరం. అయితే, యూపీఐ డిజిటల్ నెట్‌వర్క్ వ్యవస్థ భద్రత, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ, వినూత్న మార్పుల కోసం సుస్థిరమైన ఆదాయ నమూన అవసరం. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులకు యూపీఐ ఉచితంగానే ఉంటుంది. ' - అని రేజర్ పే సీఈఓ హర్షిత్ మాథుర్ పేర్కొన్నారు.

**మరి చట్ట సవరణ దేనికోసం?**

లోక్‌సభలో సవరణ బిల్లు ఆమోదంతోనే ఈ గందరగోళం నెలకొంది ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. భవిష్యత్తులో విధించే మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ఛార్జీలు కేవలం పెద్ద వ్యాపార సంస్థలు మాత్రమే భరిస్తాయని తెలిపింది. సాధారణ కస్టమర్లు చేసే పీ2పీ, లావాదేవీలు, చిన్న కిరాణా షాపుల వ్యాపారులకు ఎటువంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఎన్‌పీసీఐ సారథ్యంలోని కమిటీ దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఐ సామాన్యుడికి ఉచితంగానే ఉందుబాటులో ఉంటుందని వెల్లడించారు.




# ఉద్యోగం మారారా.. మీ ఖాతాలు మెర్జ్ చేయకపోతే

**ప్రస్తుత రోజుల్లో కెరీర్ గ్రోత్ కోసం ఉద్యోగాలు మారుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సైతం మారుతుంది. ఒకే యూఏఎన్ నంబర్ ఉన్నప్పటికీ పీఎఫ్ ఖాతా సంఖ్య వేరుగా ఉంటుంది. దీంతో ఉద్యోగం మరినప్పుడు దానిని మెర్జ్ చేయాల్సి ఉంటుంది. లేదంటే చాలా వరకు ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. మరి ఆ ప్రాసెస్ ఎలాగో తెలుసుకుందాం.**

కెరీర్ గ్రోత్ కోసం ఉద్యోగాలు మారుతున్నారా? ఇలా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు మీ యూఏఎన్ (ఖూాచీ) నంబర్ ఒక్కటే ఉన్నప్పటికీ, కొత్త కంపెనీలో చేరిన ప్రతిసారీ కొత్త పీఎఫ్ ఖాతా నంబర్ జనరేట్ అవుతుంది. చాలా మంది ఉద్యోగులు పాత పీఎఫ్ అకౌంట్లలో ఉన్న సొమ్మును అలాగే వదిలేయడం లేదా విత్ డ్రా చేసుకోవడంచేస్తుంటారు. కానీ, పాత అకౌంట్లను ప్రస్తుత ఖాతాలోకి విలీనం చేయడం వల్ల పొందే కీలక ప్రయోజనాల వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

**పీఎఫ్ ఖాతాల విలీనంతో వచ్చే లాభనష్టాలివే..**




ఉద్యోగం మారినప్పుడు పాత పీఎఫ్ ఖాతాలోని సొమ్మును కొత్త ఖాతాకు మార్చాలి. ఇలా చేయడం వల్ల మీ రిటైర్మెంట్ సేవింగ్స్ ఖాతా ఒకేచోట సురక్షితంగా ఉంటుంది. విత్‌డ్రా చేసుకునేటప్పుడు ఇబ్బందులు ఉండవు. పీఎఫ్ రూల్స్ ప్రకారం ఉద్యోగం మారినా సర్వీస్ కంటిన్యూటీ ఉండేలా చూసుకోవాలి. పాత బ్యాలెన్స్‌ను కొత్త ఖాతాకు బదిలీ చేయడంద్వారా మీ సర్వీస్ హిస్టరీ కంటిన్యూ అవుతుంది. 5 ఏళ్ల సర్వీస్ పూర్తి కాకముందే పీఎఫ్ డ్రా చేస్తే టీడీఎస్ పన్ను పడుతుంది. విలీనం చేయడం వల్ల ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు.

రిటైర్మెంట్ సమయంలో లేదా అత్యవసర సమయంలో పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేయాలంటే నిధులు ఒకచోట ఉంటే తీసుకోవడం ఈజీ. వివిధ ఖాతాల నుంచి విత్‌డ్రా చేయాల్సిన అవసరం తప్పుతుంది. అలాగే పీఎఫ్ సొమ్ముపై లభించే వార్షిక వడ్డీ అసలులో కలిసి చక్రవడ్డీ రూపంలో పెరుగుతుంది. నిధులన్నీ ఒకే ఖాతాలో ఉంటే రిటైర్మెంట్ నాటికి భారీ నిధి సమకూరుతుంది.

ఈపీఎఫ్ రూలం ప్రకారం కనీసం 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుంటేనే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా పెన్షన్ పొందే అర్హత లభిస్తుంది. సర్వీస్ హిస్టరీ క్రమం తప్పకుండా విలీనమైతేనే ఈ 10 ఏళ్ల వ్యవధి పూర్తవుతుంది.

**ఖాతాలను ఎలా మెర్జ్ చేయాలి?**

ఈపీఎఫ్ఓ మెంబర్ సేవా పోర్టల్ ఓపెన్ చేసి యూఏఎన్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి.

మెనూలోని ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి వన్ మెంబర్- వన్ ఈపీఎఫ్ అకౌంట్ ఆప్షన్ ఎంచుకోవాలి అక్కడ మీ వ్యక్తిగత వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. వాటిని ధ్రువీకరించాలి.

పాత అకౌంట్లన్నీ ఒకే చోట చేర్చేందుకు యూఏఎన్ ఐడీ ఎంటర్ చేయాలి.

మీ మొబైల్ నంబర్‌కు వచ్చే వన్ టైమ్ పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే వెరిఫికేషన్‌కు వెళ్తుంది.

మీ నుంచి వెళ్లిన రిక్వెస్ట్ ప్రస్తుత ఎంప్లాయర్ ఆమోదించాల్సి ఉంటుంది.

ఆమోదం పొందిన తర్వాత ఈపీఎఫ్ఓ మీ రిక్వెస్ట్‌ను ప్రాసెస్ చేస్తుంది.

ఒకసారి ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యాక పాత అకౌంట్లలోని నగదు ఒకే ఖాతాలో కనిపిస్తుంది.

# ఇన్వెస్టర్లకు పండగే.. ఏకంగా 9 ఐపీఓలు వస్తున్నాయ్..

**రూ.7681 కోట్లు సమీకరణ..!**

భారతీ ప్రాథమిక మార్కెట్ ఈ వారం ఫుల్ బిజీ కానుంది. ఎందుకంటే ఈ వారం ఏకంగా 9 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. రూ. 7,681 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మెయిన్‌బోర్డుతో పాటు ఎస్ఎంసీ సెగ్మెంట్ నుంచి ప్రధాన కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూలు ఆగస్టు 10 నుంచి 12 తేదీల మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. మరి ఏ కంపెనీ ఎప్పుడు వస్తుంది? అనే వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు పండగే. భారతీయ ప్రాథమిక మార్కెట్ ఈవారం పబ్లిక్ ఇష్యూలతో కళకళలాడనుంది. ప్రముఖ ఇ-కామర్స్ ఎనేబుల్మెంట్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్, ప్రముఖ డెయిరీ బ్రాండ్ మిల్కీ మిస్ట్ వంటి దిగ్గ కంపెనీలతో సహా మొత్తం 9 కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. ఈ కంపనీలు అన్నీ కలిసి రూ. 7,681 కోట్లు




సమీక రించేందుకు మార్కెట్లోకి అడుగుపెడుతు న్నాయి. లిస్టింగ్ గెయిన్స్ కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికిఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. మరి ఏ కంపెనీ ఎప్పుడు వస్తుంది? అనే వివరాలు తెలుసుకుందాం.

ఈ జాబితాలో మోల్బియో డయోగ్ని స్టిక్స్ ధూత్ ట్రాన్స్‌మిషన్, మిల్కీ మిస్ట్ డైరీ ఫుడ్, ఫాస్కినేట్ టెక్స్‌టైల్స్, షిప్‌రాకెట్, బెహారీ లాల్ ఇంజినీరింగ్, ప్రమోదిని మెడికేర్, క్యూ అండ్ టీ ఫుడ్స్, షామ్ ఫామ్ వంటివి ఉన్నాయి. ఈ కంపెనీల పబ్లిక్ ఇష్యూలు ఆగస్టు 10 నుంచి 12వ తేదీల మధ్య సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తున్నాయి. ఆగస్టు 14 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగనుంది. అలాగే వీటితో పాటు ఈ వారం ఏకంగా 8 కంపెనీలు మార్కెట్ల లిస్టింగ్ కానున్నాయి.

**అతిపెద్ద ఐపీఓ ఇదే**

ఈ వారం వస్తున్న పబ్లిక్ ఇష్యూల్లో ధూత్ ట్రాన్స్‌మిషన్ అతిపెద్ద ఐపీఓగా నిలిచింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 10వ తేదీన మొదలై 12వ తేదీతో ముగుస్తుంది. ఈ మెయిన్‌బోర్డ్ ఐపీఓ షేరు ధరలు రూ. 829- 871గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ. 3066.89 కోట్లు సమీకరించనుంది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ. 1400 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 1,666.89 కోట్లు సమీకరించనుంది. ప్రస్తుతం ఈ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం 29 శాతంగా ఉంది. ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్.. రూ. 11000 కోట్ల జెప్టో ఐపీఓ.. మరో 5 కంపెనీలకూ సెబీ ఆమోదం మిల్కిమిస్ట్ డైరీ ఫుడ్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 11వ తేదీన మొదలై 13వ తేదీతో ముగుస్తుంది. రూ. 1553 కోట్లు సమీకరించే లక్ష్యంతో మెయిన్‌బోర్డు విభాగంలో వస్తోంది. షేర్ల ప్రైస్ బ్యాండ్ రూ. 133-140 గా నిర్ణయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 1428 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 125 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపీఓ జీఎంపీ 19 శాతంగా ఉంది.

**షిప్‌రాకెట్ ఐపీఓ**

షిప్ రాకెట్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 12వ తేదీన మొదలై 14వ తేదీతో ముగుస్తుంది. ప్రైస్ బ్యాండ్ రూ. 92-97గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ. 1617.48 కోట్లు సమీకరించనుంది. ఇందులో ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 885.50 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 731.98 కోట్లుగా సమీకరించనున్నారు. ఈ ఐపీఓ జీఎంపీ 16 శాతంగా ఉంది.

మొల్బియో డయాగ్నోస్టిక్స్ ఐపీఓ

ఐపీఓ మెయిన్‌బోర్డు విభాగం నుంచి వస్తోంది. ఆగస్టు 10వ తేదీన సబ్‌స్క్రిప్షన్ మొదలై 12వ తేదీ వరకు ఉంటుంది. రూ. 939.70 కోట్లు సమీకరించనుంది. షేరు ధరలు రూ. 768-807 గా నిర్ణయించారు.

బెహారీ లాల్ ఇంజినీరింగ్ ఐపీఓ

బెహారీ లాల్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 12న ప్రారంభమవుతోంది. మొత్తం రూ. 301.62కోట్లు సమీకరించనుంది.

## పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సమావేశం



**పటాన్చెరు, ఆగస్టు 09 (నినాదం):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జే--ఐజేయు) ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా , ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్ తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టి యు డబ్ల్యూ జె (ఐజేయు) కార్యవర్గాన్ని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ టి డబ్ల్యూ సమావేశానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశానికి టి యు డబ్ల్యూ జె(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ఏ. కె. ఫైజల్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు, సంగారెడ్డి జిల్లా బండారు యాదగిరి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు. ఆసిఫ్, ఎలక్ట్రానిక్ మీడియా సెక్రెటరీ చెన్న బసవేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, జర్నలిస్టుల సమస్యలు, సంఘం బలోపేతం, నియోజకవర్గ స్థాయిలో కార్యవర్గ ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి బోనాలు

- అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 9 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలో అమ్మవారి బోనాలు ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు అమ్మ వారి దేవాలయాలలో మహిళలు బోనాలతో కిటికీటలాడాయి. ఓల్డ్ ఆల్వాల్ పోచమ్మ టెంపుల్ లో ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. మచ్చ బొల్లారం పలు అమ్మవారి దేవాలయాలు మహిళా భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోతుకుంట ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. శివసత్తుల పూనకాల. పోతరాజుల విన్యాసాలు. డప్పు వాయిద్యాల నడుమ తొట్టెలే ఊరేగింపు ఘనంగా సాగింది. మహిళలు అమ్మవారికి సాకలు. బోనాలు అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## 42వ సారి రక్తదానం చేసిన నరేందర్ బాబు



**రాజేంద్రనగర్ , ఆగస్టు 9 (నినాదం):** జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి కిస్మత్‌పూర్‌లోని గిరిధారి అవిఘ్న అపార్ట్‌మెంట్‌లో 'లెట్స్ హెల్ప్ సంవన్' ఎన్జీవో ఆధ్వర్యంలో ఆదివారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండ్లగూడ జగీర్, కిస్మత్‌పూర్, హైదర్షకోట్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతూ, సమాజంలో రక్తం లేక ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడటం మన అందరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 నుండి 45 రోజులకు ఒకసారి రక్తం మార్చాల్సి ఉంటుందని, అలాంటి వారి ప్రాణాలు నిలపాలంటే రక్తదాతలు నిరంతరం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేందర్ బాబు స్వయంగా 42వ సారి రక్తదానం చేసి యువతకు, కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారు. ఆయన చొరవను పలువురు అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో అపార్ట్‌మెంట్ వాసులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు నికిత, రమీజ్, జయసింహా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందిపంట సస్యరక్షణకోసం సూచనలు

### ఏవో జ్యోతి



**వికారాబాద్, ఆగస్టు 9(నినాదం ):** రైతులు సాగుచేస్తున్న పంటల్లో ప్రధాన మైన పంటగా కంది సాగుచేయడం రివాజు. ముఖ్యంగా జిల్లా పరిధిలోని తాండూర్ నియోజకవర్గం లో కంది ప్రధాన వాణిజ్య పంటగా రైతులు సాగు చేస్తారు. అయితే ఈ పంట సస్యరక్షణ చర్యలను సంబంధిత శాస్త్రవేతలు పలు సూచనలు చేసినట్లు ఏ వో జ్యోతి తెలిపారు. వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలని అన్నారు. 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటికి కలిపి ఆకులు, కాండం మరియు మొక్క మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఫైటోప్థోరా మాడు, ఎండు తెగులుకు అత్యంత అనుకూలం. కావున తెగులు సోకినా పంట పై లీటరు నీటికి 2.5 గ్రా. మేటలాక్సిల్ 25 % డబ్ల్యు. పి. మందును కలిపి పిచికారి పంపు నాజిల్ తిసి మొక్క మొదలు తడిచి నేలలోకి ఇంకే విధంగా సాలు మొత్తం తడపాలి. ఈ విధంగా చేయడం వలన తెగులు వ్యాప్తిని అరికట్టవొచ్చు. 13:0:45 లేదా 19:19:19 ను 10 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి 200 లీ. మందు ద్రావకాన్ని పిచికారి చేయాలి. కంది పంటలో పూత, మొగ్గ దశలో ఉన్నప్పుడు వర్షాలు ఎక్కువైతే కాయ తొలుచు శనగపచ్చ పురుగు మరియు మారుకామచ్చల పురుగు ఉధతి రావడానికి అవకాశం ఉందిఏ కావున నివారణకు పైరు మొగ్గ దశ నుండి కాయ దశ వరకు 1 లేదా 2 సార్లు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ. లేక అసిఫేట్ 1.5 గ్రా. లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. పై మందులు తరువాత కూడా శనగ పచ్చ పురుగు నివారించలేక పోతే ఇండాక్సీకార్బ్ 1.0 మి. లీ. లేదా స్పైనోసాడ్ 0.3 మి. లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5% యస్.పి. 0.3 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 39.35% యస్.సి. 0.2 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% యస్.జి. 0.4 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 9.3% మరియు లామ్డాసైహాలోత్రిన్ 4.6% జెడ్.సి. 0.4 మి.లీ.లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చని ఏవో స్పష్టం చేశారు.

## ఆషాడ మాస బోనాల వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గాజులరామారం డివిజన్, మహదేవపురం డివిజన్, రోడామేస్త్రీనగర్ డివిజన్, షాపూర్‌నగర్ డివిజన్ లలో ఉన్న పలు అమ్మవారి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీల సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ను , బుచ్చి రెడ్డి ని శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డితో పాటు, కూడా మేస్త్రి నగర్ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, బాలకృష్ణ, రఘు రెడ్డి, బలరాం, పత్తి శ్రీనివాస్, దుర్గేష్, తౌఫిక్, సాయి, నరేందర్, కృష్ణ, గోపాలకృష్ణ, బుజ్జి, విజయ్, స్థానిక నాయకులు, బాలకృష్ణ, శ్రీనివాస్, పవన్ గుప్తా, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో నాణ్యత కరువు



- అధికారులకు పట్టింపు లేదు

**వికారాబాద్, ఆగస్టు 9(నినాదం ):** ప్రభుత్వం పనులంటే నాణ్యత లోపానికి పరాకాష్టగా మారాయి. రాజుల పైసలు రాళ్ళ పాలు అన్న ఛందంగా మారింది నిర్మాణాల పరిస్థితి. ప్రస్తుతం వికారాబాద్ మండల పరధి గంగారం నాగారం రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో సంబంధిత అధికారులు నిర్దేశించిన మట్టిని కాకుండా నల్లమట్టి, పాత మట్టి వినియోగిస్తున్నారని స్థానికుల విచారం వ్యక్తం చేస్తున్నారు. పనులపై అధికారుల పర్యవేక్షణ లేదంటూ వారు అంటున్నారు. ఉన్నత అధికారులు స్పంధించి నాణ్యతపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ నుంచి గంగారం మీదుగా నాగారం వరకు కొనసాగుతున్న రోడ్డు పనుల నాణ్యతపై స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఈ పనుల్లో నిబంధనలకు విరుద్ధంగా నాసి రకం మట్టి వినియోగిస్తున్నారని, పనులను సంబంధిత అధికారులు సక్రమంగా పర్యవేక్షించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. మొరం బదులు నల్లమట్టి రేగడి మట్టి రోడ్డు నిర్మాణంలో అడుగుభాగంలో ఫౌండేషన్ కోసం నాణ్యమైన మొరం వినియోగించాల్సి ఉండగా, నల్లమట్టిని ఉపయోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురిస్తే ఈ మట్టి కుంగిపోయి రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాత రోడ్డు మట్టినే తిరిగి వినియోగిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న బీటీ రోడ్డును తవ్విన తర్వాత వచ్చిన మట్టినే తిరిగి రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం జరుగుతోందని వారు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని ఇలాంటి రోడ్డు పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతను నిర్ధారించాల్సి ఉండగా, తగిన స్థాయిలో పర్యవేక్షణ కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి రోడ్డు పనుల నాణ్యతపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉపయోగిస్తున్న మట్టి, నిర్మాణ సామగ్రి నాణ్యతను సాంకేతికంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మాకు నాణ్యమైన రోడ్డు కావాలని నాసిరకం రోడ్డు వద్దు అంటూ స్థానికులు స్పష్టం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించకపోతే రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో నిర్మిస్తున్న అంతర్గత సీ సీ రోడ్ల నిర్మాణం దారుణంగా ఉంటుందని ఆయా గ్రామాలకు చెందిన వారు చెబుతున్నారు. సీ సీ రోడ్డు నిర్మాణంలో ఇసుక, డస్ట్ సమపాలల్లో తగిన సిమెంట్ మిలితం చేసి రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా నమూనాకోసం ఇసుకను పని స్థలంలో పోసి నామమాత్రంగా కలుపుతూ 80 శాతం డస్ట్ పోసి రోడ్లు నిర్మిస్తున్నారని ఇది జగమెరిగిన సత్యమని పరిశీలకులు భావిస్తున్నారు. పనిప్రదేశంలో అధికారుల జాడకుండా ఉండదని సంబంధించిన ప్రజా ప్రతినిధి ఛాయాలకు కూడా రారని అంటున్నారు. ఈ పరిస్థితిలో రోడ్డు నిర్మాణంలో నాణ్యత కోసం వెతకడం ఎండమామిలో నీటిచమ్మ కోసం వెతికినట్లుగా ఉంటుందని అంటున్నారు. ఈ విషయాన్ని చాలెంజ్‌గా తీసుకుంటే నాణ్యత ప్రమాణాలపై క్షేత్రస్థాయి పరీక్షలకు సిద్ధమేనని పలువురు అంటున్నారు. గతంలో నిర్మాణాలు చరిత్ర పుటల్లో నిలిచాయని నేటి నిర్మాణాలు సంవత్సరాలు కూడా మనుగడ సాగించడం లేదని అంటున్నారు. ఇకనుండైనా నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిబద్ధతను చాటాలని పలువురు కోరుతున్నారు.

# దారి ఇలా-వెళ్ళేదెలా?

### రోడ్డు వేయించాలని విద్యార్థుల వేడుకోలు





**కొడంగల్, ఆగస్టు 08(నినాదం):** బొంరాస్ పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామ పంచాయతీకి చెందిన కొన్ని కుటుంబాలు ఏళ్ళనాటి నుండి తమ వ్యవసాయ పొలాల్లోనే నివాసం ఏర్పరుచుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఊరి నుంచి వారి పొలాలకు 1.5 కిలోమీటరు దూరం ఉంటుంది. తాతల నాడు ముగ్గురు నివాసాలు ఏర్పరుచుకోగా ఇప్పుడు ఆ సంఖ్య ముప్పై కుటుంబాలకు చేరింది. నివాసం ఏర్పరచుకున్న ఆ ప్రాంతాన్ని ఇప్పుడిప్పుడు బంగారు పల్లెగా పిలుచుకుంటున్నారు. ఆప్రాంతానికి బంగారు పల్లెగా రికార్డు కావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ గత ప్రభుత్వం లో తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్ కట్టించారు. అన్ని కుటుంబాలు కలిసి శివకుమార్ అనే యువకుడి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి కూడా కట్టించారు. అక్కడ అందరూ కూడా వ్యవసాయం, కూలీనాలీ చేసుకుని పొట్టపోషించుకుంటారు. తుంకిమెట్ల-కోస్గి రోడ్డు నుండి వారి నివాసాల వరకు కిలోమీటరు దూరం మట్టి తొవ్వలో ద్విచక్ర వాహనాలపై, కాలినడ ద్వారా తుంకిమెట్ల గ్రామానికి నిత్యవసర పనుల మీద రాకపోకలు కొనసాగిస్తుంటారు. కాలినడక వెళ్ళే మట్టి రోడ్డు గుంతలు పడడంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో తొవ్వ మొత్తం బురదమయంగా ఉండడంతో ఒక్కోసారి కాలుజారితే శరీరమంతా బురదమయం కావాల్సిందే ననీ, ఒక్కసారి ద్విచక్ర వాహన దారులు కూడా కింద పడి బురద అంటించుకోవాల్సిందే అంటూ వాపోతున్నారు.

**ఇలా ఎన్నిరోజులు..**

కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలకు రోడ్డు పనులు జరుగుతున్నాయనీ, కానీ మావైపు ఎవరూ చూడడం లేదని ప్రాంతానికి చెందిన శివకుమార్ అనే యువకుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ముప్పై కుటుంబాల సభ్యులు రోడ్డు లేక ఏళ్ళనాటి నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతినిత్యం నిత్యవసర పనుల మీద తుంకిమెట్లకు వెళ్ళాల్సిందేనని, సాయంత్రం వచ్చేటప్పుడు చీకటి సమయంలో మరీ ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు వేయించి,రోడ్డు వెంబడి వీధి లైట్లు మంజుల చేస్తే ముఖ్యమంత్రికి ఋణపడి ఉంటామంటున్నారు.

**పాఠశాలకు వెళ్ళాలంటే-బురద అంటాల్సిందే : విద్యార్థులు**

ఆప్రాంతంలో ఉండే చిన్న పిల్లలు చదువుకోడానికి తుంకిమెట్ల గ్రామానికి కాలినడక వెళ్తుంటారు. వర్షాకాలంలో తొవ్వ మొత్తం గుంతలు పడడంతో నీరు మలిచి దారంతా బురదమయం అవుతుందనీ, ఒక్కోసారి కాలు జారి బురదలో పడుతున్నామని, పాఠశాల కు వెళ్ళేందుకు ఆలస్యం అవుతుందనీ, ఆటంకం కలుగుతుందనీ, ప్రభుత్వం స్పందించి మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లు వేస్తున్నారనీ, మాకు ఏళ్ళ తరబడి రోడ్డు సౌకర్యం కలగడం లేదని, ముఖ్యమంత్రి చొరవ తీసుకుని మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని చిన్నారుల నోట వినబడుతుంది.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం):** బోనాల పండుగ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, సంజయపురి కాలనీ, అంజయ్య నగర్, సోమయ్య నగర్ ప్రభుత్వ పాఠశాల, ఫతేనగర్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలి



**వికారాబాద్, ఆగస్టు 9(నినాదం ):** ఆదివాసీల హక్కులను హరిస్తున్న ప్రభుత్వం విధానలను అడ్డుకోవాలని, 1/70, అటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ వికారాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మల్లన్నలు అన్నారు. ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం తెలంగాణ ప్రజా ఫ్రంట్ వికారాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మల్లన్న, వికారాబాద్ జిల్లా, చెంచుగూడెం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, భూమి, అడవి, జీవనాధారాల పరిరక్షణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ, నేటికీ వారి భూములు, అడవులు, సహజ వనరులపై దోపిడీ కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు. మైనింగ్, పరిశ్రమలు, ప్రాజెక్టులు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఆదివాసీలను వారి నివాస ప్రాంతాల నుంచి తరలించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల ఉనికినే దెబ్బతీసే విధానాలను అభివృద్ధిగా పరిగణించలేమని స్పష్టం చేశారు. ఆదివాసీల భూములకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అక్రమంగా బదలాయించిన గిరిజన భూములను తిరిగి ఆదివాసీలకే అప్పగించాలని కోరింది. అలాగే అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం సాగు భూములు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలను ఆక్రమణ దారులుగా చిత్రీకరించడం సరికాదని, అడవిని కాపాడుతూ జీవిస్తున్న వారికే అటవీపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పి ఈ ఎస్ ఏ చట్టం ప్రకారం గ్రామసభలకు ఉన్న అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, నీరు, అడవి, ఖనిజ వనరులపై నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక గ్రామసభల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, రహదారులు, గృహ వసతులు వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటికీ తగిన స్థాయిలో లేవని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక, హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు నాయకులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ వికారాబాద్ జిల్లా కోశాధికారి మల్లన్న, జీ. మల్లయ్య, చందర్, రాములు, వెంకటయ్య , ఎల్లయ్య, గోరయ్య, బి. వెంకటయ్య, రాజ్కుమార్, సురేష్, క్రిష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా బోనాల ఊరేగింపు

- శివసత్తులతో డప్పుల దరురులతో మార్మోగిన గ్రామాలు



**వికారాబాద్, ఆగస్టు 9(నినాదం ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగ బోనాలు. ఆషాడమాసంలో మొదట గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ప్రారంభమవుతాయి. తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరుగుతుంది. ఈ రెండు చోట్ల బోనాల పండుగ అంగరంగవైభవంగా జరిగింది. ఇక ఆగస్టు 9 వతేదీ ఆదివారం హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంలో ఈ బోనాల పండుగ ఉత్సవాలు జరుగుతాయి. హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలు అదేరోజుగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో వాడ వాడ లో భూనాలు ఊరేగాయి. డప్పుల దరువులతో, శివ సత్తులతో, పోతారాజుల విన్యసాలతో బోనాల పండగను జిల్లా ప్రజలు ఆస్వాదించారు. బోనం ఆంటే భోజనం అని అర్ధం. అమ్మవారికి భక్తిప్రపత్తులతో,ప్రేమాప్యాయతలతో సమర్పించే నైవేద్యమే బోనం. కొత్త మట్టికుండలో లేదా ఇత్తడి పాత్రలోగానీ వండిన అన్నం, పాలు, బెల్లం కలిపి తయారుచేసిన ప్రసాదాన్ని పసుపు, కుంకుమలతో అలంకరించిన కుండలో ఉంచుతారు. కుండపై వేపాకులు, అలాగే పైన పసుపు రాసిన మరో చిన్నకుండ, అందులో నూనెపోసి దీపంవొత్తి పెట్టి దీపం వెలిగిస్తారు. అలా దీపం వెలుగుతూ ఉండగా ఆ బోనం కుండను తలపై పెట్టుకుని మహిళలు అమ్మవారి ఆలయానికి తీసుకుని వెళ్తారు. ఈ దృశ్యం భక్తిపరవశంతో, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలచింది. అమ్మవారికి బోనం సమర్పించడం వెనుక తమను కాపాడుతూ రక్షణగా నిలుస్తున్నందుకు కృతజ్ఞత కోరే భక్తిభావం దాగి ఉంటుంది. ఎవరికీ ఏ కష్టాలు రాకుండా, ఆపదలు సంభవించకుండా తమ కుటుంబాన్ని, తమ గ్రామాన్ని, పట్టణాన్ని, నగరాన్ని, దేశాన్నీ చల్లగా కాపాడమని అమ్మవారిని వేడుకుంటూ , భక్తులు మొక్కులు చెల్లిస్తూ బోనం సమర్పించారు. ఈ భక్తివేడుక ఎంతో నేత్రపర్వంగా సాగాయి. బోనం సమర్పించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. డప్పుల శబ్దాలు, పోతురాజుల నృత్యాలు, రంగురంగుల ఊరేగింపులు, భక్తుల జయ జయధ్వానాలతో బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మికత అడుగడుగునా ఉట్టిపడేలా జరిగాయి. అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అనే విశ్వాసం ప్రతిభక్తుడి హృదయంలో అణువణువునా నిండి ఉంటుంది. దయగల దేవత, కరుణించే తల్లి అయిన అమ్మవారి కృపాకటాక్ష వీక్షణలు మనందరి మీద ఉండాలని ప్రార్తించారు.

## స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, ఆగస్టు 09 (నినాదం):** జెపి కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ బండల మల్లన్న దేవాలయం పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయం స్లాబ్ నిర్మాణ పనులను ఆదివారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, నిర్వహణ కోసం సొంత నిధులతో వ్యాపార సముదాయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయాలలో నిర్వహించిన ఆషాడమాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోనాల వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం):** బోనాల పండుగ వేడుకల సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, ఓబీసీ మోర్చా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు జె.కె. శేఖర్ యాదవ్, యువనాయకులు ఆర్థిక్ యాదవ్, షిరిడి హిల్స్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాయక్, పందరీ యాదవ్, వినోద్ యాదవ్, ప్రభాకర్, సురేందర్, మహేష్, నరేందర్ పాల్గొన్నారు.

### గణితశాస్త్రంలో హరితకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఆగస్టు 09 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని దాదా హరిత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సాధారణీకరించిన మెట్రిక్ ప్రదేశాలలో స్థిర బిందు సిద్ధాంతం, దాని అనువర్తనాలపై ఒక అధ్యయనం' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి, సహ-మార్గదర్శి డాక్టర్ కె. రామకోటేశ్వరరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, సంక్లిష్టమైన గణిత సమ్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించే గణితశాస్త్రంలోని ఒక ముఖ్యమైన శాఖ అయిన ఫిక్స్ డ్ పాయింట్ థియరీ రంగానికి ముఖ్యమైన తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. ఈ పరిశోధన, జనరలైజ్డ్ మెట్రిక్ స్పేసెస్ లో ఇప్పటికే ఉన్న పరిజ్ఞానాన్ని బలపరిచే, భవిష్యత్తు పరిశోధనలకు పటిష్టమైన పునాదిని వేసే అనేక నూతన సైద్ధాంతిక ఫలితాలను అందిస్తుందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు పరిశోధకులకు ప్రయోజనం చేకూర్చి, గణితం, సైన్స్, ఇంజనీరింగ్ లో మరింత పురోగతిని ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నట్టు తెలియజేశారు. డాక్టర్ హరిత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్ తదితరులు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**52 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు**





**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** చిన్ననాటి మధురస్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ 52 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయ ఆలింగనం చేసుకోవడంతో పాటు సంతోషంగా గడిపారు. హుజురాబాద్ లోని కాలేశ్వరం లోగల ముక్తేశ్వర స్వామి దేవాలయ డైరెక్టర్ తాటిపల్లి రాజన్న నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయికలో చిన్ననాటి మిత్రులు ఒకే చోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది తమ తమ అనుభవాలను కుటుంబ పరిస్థితులను తెలియజేయ డంతో పాటు చిన్నతనంలో అందరూ కలిసి చేసిన చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. చాలా సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులు ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం తాటిపల్లి రాజన్న మాట్లాడుతూ, 1974 సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న మిత్రులు ఒకే చోట కలుసుకోవాలని చేసిన ప్రయత్నం విజయవంతం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. 52 సంవత్సరాల తరువాత అందరం కలుసుకొని ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారి అనుభవాలను పంచుకుంటూ ఆనందంగా గడిపామని ఇలాంటి అవకాశం మళ్ళీ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ పనకంటి చందు ధనుంజయ్ రాధా కిషన్ గంగా శంకర్ రాధా కిషన్ రంగి సత్యనారాయణ ఉమాశంకర్ గట్టు సత్యనారాయణ సుధాకర్ దేవేందర్ బాపురెడ్డి సూర్య ప్రకాష్ అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం సంక్షేమంపై గళమెత్తిన ఎమ్మెల్యే

**ఇసుక కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**ఇసుకపై నిషేధాజ్ఞలు ఎత్తివేయాలి..**

**ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** హుజరాబాద్ నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి వీణవంక మండలంలోని కల్వల ప్రాజెక్టుకు 70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని దానితోపాటు తనుగుల చెక్ డాం వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎల్నీనో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువ ఉంటుందని అధికారులు అధికారులు చెబుతున్నారని వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి హుజురాబాద్ ప్రజలకు తాగునీరు సాగునీరు అందించాలని కోరారు. కరీంనగర్ కొత్త జిల్లాలోని ప్రముఖ రామాలయంగా ఉన్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కమలాపూర్ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీనవక మండలంలోని డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు గతంలో మంజూరు చేసిన పదుకొను కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించాలని కోరారు. జమ్మికుంట పట్టణంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్లో 80 శాతం పనులు పూర్తిగా రెండు పట్టణాలకు రెండు కోట్ల నిధులు కావాలని జమ్మికుంట పట్టణంలో 100% టాక్స్ కలెక్ట్ చేయగా ఇన్సెంటివ్ గా రావాల్సిన మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరారు.

**ఇసుక దొరకక ప్రజల ఇబ్బందులు..**

నియోజకవర్గంలో ఇసుక రవాణా కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నప్పటికీ 1500 రూపాయలకు దొరకాల్సిన ఇసుక 7500 వరకు విక్రయిస్తున్నారని మంత్రులను దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దపల్లి మానకొండూరు నియోజకవర్గం మాదిరిగా హుజురాబాద్ నియోజకవర్గంలోనూ ట్రాక్టర్ల్కు ఆన్లైన్ విధానం లేకుండా ఇసుక తరలింపుకు అనుమతులు కల్పించాలని కోరారు. నియోజకవర్గంలోని మానేరు పరివాహక ప్రాంతాల నుండి నియోజకవర్గం పరిధి లోపల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక రవాణా చేసేందుకు అధికారులు అనుమతించాలని చెక్పోస్టులు ఎత్తేసి ఇసుకను చౌక ధరకు అందేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇసుక దొరకక ఇందిరమ్మ ఇండ్లకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని 7500 రూపాయలు పెట్టి ఇసుకను కొనలేక లబ్ధిదారులు ఇబ్బం దులు పడుతున్నారని నియోజకవర్గం దాటి ఇసుక రవాణా జరిగితే కేసులు నమోదు చేయాలని నియోజక వర్గం పరిధి లోపల ఇసుకకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

**దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి..**

హుజరాబాద్ నియోజకవర్గంలో పెండింగులో ఉన్న దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు సైదాబాద్ జిల్లా పట్టాలను తిరిగి ఇవ్వాలని హుజురాబాద్ మీడియా మిత్రులకు గతంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేశారని వాటిని తిరిగి ఇవ్వాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రద్దు చేసిన కొన్ని ప్రొసీడింగ్స్ కూడా పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కలెక్టర్లు అధికా రులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

**ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు**





**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదివారం రోజున పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులచే తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక పండగ అయిన బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలాగా ప్రతి గ్రామశీలో బోనాల పండుగ చాలా ప్రాచుర్యం పొందిందని అలాగే పట్టణాలలో కూడా అందరూ చాలా ఘనంగా నిర్వహించు కుంటున్నారని అందులో భాగంగా ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ఉపాధ్యాయ బృందం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు బోనం ఏర్పాటుచేసి అ బోనాన్ని నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా విద్యార్థులు ఉపాధ్యాయులు చక్కగా నిర్వహించడం జరిగినది. ఈనాటి విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయం తెలంగాణ సంస్కృతి ప్రాచీన పండుగలు వాటి ప్రాశస్త్యం తెలియజేయాలని ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు చక్కగా దోహద పడుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ ఆషాడ మాసంలో విద్యార్థులందరూ గోరింటాకును వారి చేతులకు అలంకరించుకొని మెహందీ పండుగను కూడా చాలా సంతోష భరితమైన విధానంలో నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. జయప్రకాష్, యం. సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె. రాధిక రాణి, ఎం. సుధాకర్, డి. ఉమాదేవి, ఎం. స్రవంతి, యు. లక్ష్మణ చారి, ఆర్ దేవేందర్, డి. పరమేశ్వర్, వనిత, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు

**సంప్రదాయ వేషధారణలతో విద్యార్థుల సందడి..**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. హన్మంతరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకుని, పులివేషా లు, పోతురాజుల వేషధారణతో డప్పుల మోత మధ్య ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు ఆషాఢ మాస బోనాల చరిత్ర, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల డైరెక్టర్లు రశ్మిత, వినోదరావు, వియు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో నేడే డబుల్ ఇళ్లకు శ్రీకారం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న సొంతింటి కల..**

**మంత్రుల చేతుల మీదుగా పంపిణీ ఇండ్ల పట్టాలు**



**జమ్మికుంట ఆగస్టు 9 (నినాదం) :** సొంతింటి కల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కల నెరవేరే సమయం ఆసన్నమయింది. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పేదలకు డబుల్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కుడా మాజీ ఛైర్మెన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రాం రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఆదివారం రోజున మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించే కార్యక్రమ ఏర్పాట్లను వారు స్వయంగా పరిశీ లించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలు కలలు కన్న సొంతింటి స్వప్నం నేరేవేర బోయే సమయం ఇదిఅని, కమలాపూర్, మర్రిపల్లి గూడెం, గూడూరు గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు డబుల్ ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, వాటితో పాటు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇచ్చామని, రెండవ విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి అర్హులైన పేదవారిని ఆదుకుంటా మని తెలిపారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో పార్టీ జెండా గద్దె ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షుడు, భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే అభివృద్ధి.. కాంగ్రెస్ గొప్పలు విడ్డూరం

**నగరానికి ప్రత్యేక పథకం ద్వారా రూ.1,000-2,000 కోట్లు తీసుకురావాలి,**

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ యాదగిరి సునీల్ రావు**




**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులతో జరుగుతున్న కరీంనగర్ నగర అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటూ కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్ప దంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించా రు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు నగర, జిల్లా అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపిం చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లించడాన్ని మినహాయించి, కరీంనగర్ కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్-1, అమృత్-2, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి, రైల్వే వంతెన, కేంద్ర రహదారి నిధులు, పట్టణ సవాల్ నిధి వంటి పథకాల ద్వారా కరీంనగర్‌కు నిధులు కేంద్రం నుంచే వచ్చాయని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో కేంద్రం, రాష్ట్రం చెరో 50 శాతం నిధులు సమకూర్చాల్సి ఉండగా, 46 అభివృద్ధి పనుల్లో 41 పూర్తయ్యాయని పేర్కొన్నారు. అమృత్ పథకం రెండు విడతల్లో రూ. 274 కోట్లు, మూడో విడతలో మరో రూ. 80 కోట్లు వచ్చాయని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో పట్టణ సవాల్ నిధి కింద కరీంనగర్ అభివృద్ధికి రూ. 840 కోట్లు సమకూరా యని సునీల్ రావు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ హామీతో బ్యాంకు రుణాలు, హడ్కో ద్వారా నిధులు సమకూరుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించడాన్ని గొప్పగా చెప్పుకోవడం సరికాదన్నారు. రైల్వే వంతెన నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ భూసేకరణ పూర్తికాక పనులు ఆలస్యమవుతున్నాయని ఆరోపిం చారు. సేతుబంధన్ పథకం కింద కేంద్రం రూ. 156 కోట్లు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా వాటిని వినియోగించి పనులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవు తోందని విమర్శించారు. కరీంనగర్ నగరానికి ప్రత్యేక పథకం రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 1,000--2,000 కోట్లు తీసుకురావాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. అలా నిధులు తీసుకొస్తే తమ పాలకవర్గం తరఫున ఘనంగా సన్మానిస్తామని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయకుండా, నగర అభివృద్ధికి వాస్తవంగా నిధులు తీసుకురావడంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారిం చాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామశివరాం, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్, 53వ డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత రమణ్, 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య గౌడ్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్య శ్రీనివాస్, కుంభం అనిల్, పండుగ నాగరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** నగరంలోని వాసర గార్డెన్స్‌లో ఆదివారం జనసేన కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలు చర్చించారు. మొదట మంచిర్యాల చౌరస్తా నుండి, బైక్ ర్యాలీ జరిగింది ర్యాలీ ప్రారంభించిన జనసేన నాయకులు డా బండారి రాజకుమార్ ర్యాలీ కోర్టు నుండి తెలంగాణ చౌక్ వరకు సాగింది చౌక్ లో అమర వీరులకు నివాళులు అర్పించిన అనంతరం కమాన్ నుండి వాసర గార్డెన్ వరకు కొనసాగింది. అనంతరం. పార్లమెంట్ స్థాయి సమావేశం ప్రారంభమైంది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన కరీంనగర్‌లో జనసేనను మరింత బలోపేతం చేసి, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతను పెద్ద ఎత్తున పార్టీతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య నాయకులు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తల్లూరి, ఆర్.కే. సాగర్, మచ్చ సుధాకర్, కరీంనగర్ పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ బండారి రాజ్‌కుమార్, డాక్టర్ కృష్ణప్రియతో పాటు సీనియర్ నాయకులు కందుల రాజిరెడ్డి, కాస రాజు పటేల్, అజయ్ బబ్లు, పెంటల మహేష్, మొగిలిపాలెం రమేష్, సంజీవ్, చల్ల శివారెడ్డి, చిట్టి ఉదయ్‌కుమార్ రెడ్డి, తగరపు శ్రీనివాస్, వీర్ల శ్రీనివాస్ రావు, పొన్నాల తిరుపతి, పాతూరి వేణుగోపాల్ రెడ్డి, జంగ మహేష్, కందికట్ల స్వరూప, గుండ శకుంతల, మహదేవ్ రాజ్‌కుమార్, రేగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై యువత అక్షర యుద్ధం చేయాలి

**కవుల కలాలు సమాజాన్ని మేల్కొలిపే అస్త్రాలుగా మారాలి : నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కవి సమ్మేళనానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కరీంనగర్ సాహిత్య చరిత్రలో తొలిసారిగా యువ కవులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వ్యసనాలకు వ్యతిరేకంగా 'యుద్ధం మొదలైంది' అనే అంశాన్ని ఎంచుకోవడం యువ కవుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. యువత అనంతమైన శక్తిసామర్థ్యాలకు ప్రతీక అని, స్నేహితుల ఒత్తిడి, క్షణికావేశం వంటి కారణాలతో మాదకద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే మత్తు తాత్కాలికమైనప్పటికీ, వాటి ప్రభావం జీవితంపై శాశ్వతంగా ఉంటుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు నగరపాలక సంస్థ, పోలీసు శాఖ సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. అయితే చట్టపరమైన చర్యలతో పాటు యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. కత్తి కంటే కలం గొప్పదని, కవులు తమ రచనల ద్వారా యువతను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. కవిత్వం సమాజాన్ని మేల్కొలిపే శక్తివంతమైన సాధనంగా మారాలని ఆకాంక్షించారు. యువత తమ శక్తిని విద్య, క్రీడలు, కళలు, విజ్ఞానం, ఉపాధి, భవిష్యత్ నిర్మాణంపై కేంద్రీకరించాలని సూచించారు. మాదకద్రవ్య రహిత కరీంనగర్ నిర్మాణం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్, కార్యదర్శి దొమ్మాటి శంకర్, కందూరి వెంకటేశ్వర్లు, కె.ఎస్. అనంతాచార్య, బి.వి.ఎన్. స్వామి, నీలగిరి అనిత, సాయి చరణ్‌తో పాటు యువ కవులు, సాహితీవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అశోక్‌నగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు**

**అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్ గొట్టెముక్కల ఉమారాణి వెంకటరమణ**

**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** అశోక్‌నగర్‌లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ గొట్టెముక్కల ఉమారాణి వెంకటరమణ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పుల మోత, కళాకారుల ప్రదర్శనలు, పోతురాజుల నృత్యాలతో వీధులు సందడిగా మారాయి. కార్పొరేటర్ ఉమారాణి వెంకటరమణ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పండుగను జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహాకాళీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కాలనీ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దర్గా కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా ఆలై దర్గా కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ కు గత నెల 12వ తేదీనాడు దర్గా ముజావర్లు ఎన్నుకోగా ఆదివారం పూర్తిస్థాయి దర్గా కమిటీని నియమించడం జరిగినది. దర్గా కమిటీ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యదర్శిగా మొహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, కోశాధికారిగా మహమ్మద్ సర్వర్, సంయుక్త కార్యదర్శిగా మొహమ్మద్ నయీముద్దీన్, జాఫర్, షా హుస్సేన్, జబ్బర్ సభ్యులుగా మొహమ్మద్ అల్తాఫ్ ఇమ్రాన్, ఫరీద్ బాబా, సల్మాన్, జలీల్, అలీ షరీఫ్, తాజ్, మసూద్, సమీర్, సర్వర్, గౌస్, ఖాజా పాషా, అక్రమ్ అబ్దుల్ అశు పూర్తిస్థాయి కమిటీని ఆదివారం నియమించినట్లు ఈ కమిటీ మూడేళ్లపాటు ఉంటుందని దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అక్బర్అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ తెలిపినారు. ఈ సందర్భంగా దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు దర్గా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన నూతన కమిటీకి పిలుపునిచ్చారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

**డీసీసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో ప్రారంభమైన 'భారత్ ఛోడో' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఈ ఉద్యమం ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ జిల్లా సేవాదళ్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, అహమ్మద్ అలీ, మూల కృష్ణారెడ్డి, వంగల విద్యాసాగర్, చర్ల పద్మ, బొబ్బిలి విక్టర్, అంజయ్య గౌడ్, శ్రీకాంత్, నిహాల్, జువ్వాడి అమరేందర్ రావు, అమీర్, కుంభాల రాజ్‌కుమార్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంది

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- డీసీసీ భవన్‌లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హన్మకొండ, ఆగస్టు 9 (నినాదం):** దేశ యువతపైనే ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశ్విన్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. యువజన కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ రోషిణి జైస్వాల్ , యువజన నాయకులు కార్తీక్,హర్ష,రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్




**హన్మకొండ, ఆగస్టు 9 (నినాదం):** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ ఆగస్టు 9( నినాదం):** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ, యువత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హాజరుద్దీన్ గారు, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ , నూకల వేణుగోపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు మోయిజ్ , కోడిరెక్క ఇంద్ర కుమార్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**హన్మకొండ , ఆగస్టు 9, (నినాదం):** వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం శ్రీ భద్రకాళి దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజానంతరం అర్చకులు సత్యం మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదా లను అందజేశారు.

## బీఎస్పీ నల్గొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జీగా నల్ల ప్రసాద్



**చింతపల్లి, ఆగస్టు 9 (నినాదం):** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నల్గొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జీగా నల్ల ప్రసాద్ ను నియమిస్తూ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన నల్ల ప్రసాద్ మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ నాయకత్వంలో రాష్ట్రంలోని బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. బహుజనులకు సామాజిక, రాజకీయ న్యాయం అందించడంతో పాటు అంతిమంగా రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో నల్గొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్, జిల్లా అధ్యక్షుడు రవి శంకర్ లకు నల్ల ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఏళ్ల నిరీక్షణకు తెర.. పేదల సొంతింటి కల సాకారం

- 548 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ
- మౌలిక వసతులు కల్పించి ఇళ్లను అందుబాటులోకి తెచ్చాం
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, ఆగస్టు 9 (నినాదం):** ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల నిరీక్షణకు తెరపడింది. కోదాడ బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి 548 మంది లబ్ధిదారులకు ఆదివారం పట్టాలు పంపిణీ చేశారు. పట్టణంలోని పెరిక హాస్టల్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా పట్టాలను అందజేశారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

**మౌలిక వసతులు కల్పించాం... ఎమ్మెల్యే...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇళ్లు నిర్మించడం మాత్రమే కాకుండా వాటిలో ప్రజలు సౌకర్యవంతంగా జీవించేలా విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించినప్పటికీ మౌలిక వసతులు లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను గుర్తించి అవసరమైన సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

**పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సొంత ఇల్లు కల్పించడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సామాజిక గౌరవం లభిస్తుందని అన్నారు.



**లబ్ధిదారుల ఆనందం**

ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూశామని, ఎట్టకేలకు పట్టాలు అందడంతో తమ కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇళ్లు నిర్మించినా మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుతం విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి ఇళ్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా లబ్ధిదారులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆప్యాయంగా కౌగిలించుకుని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, ఆర్డీవో సూర్యనారాయణ, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎమ్మార్వో సంతోష్ కిరణ్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- మంగపేటలో ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఆదివాసీ నాయకులు జెండాలు ఎగురవేసి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి ఆదివాసీ గ్రామ పెద్దలు, మహిళా, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, ఆదివాసీ ప్రజలు బోరు నర్సాపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి మంగపేట మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వరకు సంప్రదాయ నృత్యాలు, నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మంగపేటలోని అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలకు ఆదివాసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఆదివాసీ సమాజం తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు గొప్ప వీరయ్య, గొప్ప సమ్మారావు, పొదెం కృష్ణప్రసాద్, కొండా చెంచయ్య, కబ్బాక శ్రావణ్, నల్లబోయిన లక్ష్మణ్ దొర, అయ్యోరి యానయ్య, మద్దెల అంజయ్య, తాటి నాగరాజు, జబ్బ రవి, పొదెం రవీందర్, ఎట్టి సారయ్య, బాడిశ నాగరమేష్, పొదెం మేనక, డబ్బుల ముత్యాలరావు, చాద మల్లయ్య, తల్లడి నాగేశ్వరరావు, సోయం ఈశ్వర్, తోలేం రామకృష్ణ, కొంచెం మొగిలి, తోలేం నరసింహారావు, కోరెం శ్రీను, పూనెం రాములు, కొమరం రవి, పూనెం ప్రశాంత్, కుర్సం రమేష్, పొదెం నాగేష్, ఆక తిరుమలరావు, కొమరం లక్ష్మీపతి, కబ్బాక లక్ష్మణ్, కొమరం సారన్న, కొమరం బాలన్న, ఇరప అరుణ, తోలేం సౌమ్య, వాగబోయిన లావణ్య, పునెం సావిత్రి, ఇరప రజిని, మద్దెల నాగేశ్వరరావు, జోగ నరేందర్, ముక్తి రవి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మైల జయరాం రెడ్డి, చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఎల్పీ ముత్యాలు, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల సురేష్, మురుకుట్ల నరేందర్, ఎంపెల్లి వీరాస్వామి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భూపాలపల్లి, ఆగస్టు 9( నినాదం):** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతున్న సంస్థ యూత్ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు సమాన అవకాశాల కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి యువ కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు బట్టు కర్ణాకర్ , పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కొమరం భీమ్ ఆశయాలే స్ఫూర్తి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, ఆగస్టు 9 ( నినాదం):** ప్రపంచ ఆదివాసీల ( గిరిజనుల)హక్కుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి లోని కొమరం భీమ్ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్--జంగల్--జమీన్ పరిరక్షణ కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఆదివాసీ ప్రజల భూమి, అటవీ సంపదపై వారికి హక్కు ఉండాలని, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించబడాలని కొమరం భీమ్ పోరాటం చేశారని గుర్తు చేశారు. కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీ సోదరుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివాసీ కుటుంబాల అభివృద్ధి, విద్య, ఉపాధి, సంక్షేమం మరియు వారికి రాజ్యాంగబద్ధంగా లభిస్తున్న హక్కులను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా వారిని సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఆదివాసీ సమాజం తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు సామాజిక రంగాల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కొమరం భీమ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడే స్ఫూర్తిని నేటి తరం ఆదివాసీ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆదివాసీ యువత, ఆదివాసీ బిడ్డలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో ప్రజలకు వెలుగులు



**చింతపల్లి, ఆగస్టు 9 (నినాదం):** మండల కేంద్రంలోని ప్రధాన కూడలి ఎక్స్‌రోడ్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు, వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ ఆదివారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు తమ వీధుల్లోని విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగడం లేదని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన సర్పంచ్ గ్రామంలోని లైట్లు వెలగని స్తంభాలను గుర్తించి, మొత్తం 22 లైట్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్ వద్ద హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. ప్రధాన కూడలిలో వెలుగులు అందుబాటులోకి రావడంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులకు ఎంతో సౌకర్యంగా మారింది. ముఖ్యంగా పరిసర గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎక్స్‌రోడ్ వద్ద వెలుతురు అందుబాటులో ఉండటంతో భద్రతాపరంగా కూడా ప్రయోజనం కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్న సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎం. డి. జహీర్ అబ్బాస్ , మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, దాచేపల్లి మధు, ఎండి అఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తాం



**మిర్యాలగూడ, ఆగస్టు 9( నినాదం):** కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించామని సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారంఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు ప్రచార యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తా ఉన్నారు మిర్యాలగూడ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో పాదాచారుల ను కలిసి వారికి కరపత్రాలు ఇచ్చుకుంటూ ప్రచారం చేయడం జరిగినది. మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పెరుగుతున్న నిత్యవసర సరుకులు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను అరికట్టడంలో ఘోరంగా విఫలమైందని వారన్నారు ప్రతి యువకుడికి ఉద్యోగాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పి కల్పించకపోవడం సార్వత్రిక విద్య ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధత కల్పించాలని మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని రైతుల కార్మికుల హక్కుల పరిరక్షించాలని ఈ దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారాఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని దళిత ఆదివాసులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజన పెల్లి రామలింగం జిల్లా యాదగిరి పోలేపల్లి విజయ్ కుమార్ వేణుగోపాల్ రెడ్డి గారు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్ ధోనేటి వెంకన్న కార్తీక్ దర్శనం వినయ్ పోస్ట్ ఆఫీస్ రామయ్య గారు శ్రీనివాస్ నాగేందర్ రవి వినయ్ దేవేందర్ ఎగ్బాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



**చింతపల్లి, ఆగస్టు 9(నినాదం):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయి బాబా వారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్ హనుమంతరావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి వేద ఆశీర్వచనం పలికారు. ఆలయ పూజారులు సాయి బాబా వారి తీర్థప్రసాదాలను కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ సాయి సన్నిధి ఆలయం ఆధ్యాత్మిక విశ్వాసానికి, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఆలయాన్ని దర్శించుకోవడం పట్ల ఆలయ నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు తడకమళ్ళ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో నిఖిల్‌కు కాంస్య పతకం



**కాటారం, ఆగస్టు 09( నినాదం):** మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఇనుముల నిఖిల్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటి కాంస్య పతకం సాధించాడు. ఈ నెల 7న హన్మకొండలో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-8 బాలుర స్టాండింగ్ లాంగ్ జంప్ విభాగంలో నిఖిల్ తృతీయ స్థానంలో నిలిచి ఈ ఘనత సాధించాడు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం పట్ల నిఖిల్‌ను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు ఘనంగా అభినందించారు. నిఖిల్‌ను శాలువాతో సత్కరించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణించడం ద్వారా మంచి గుర్తింపుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య, విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, నాయకులు కుంభం స్వప్న, సుజాత, ఆత్మకూరి కుమార్, రాము, భూమయ్య, చంద్రమౌళి, కోచ్‌లు లక్ష్మణ్, కార్తీక్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో కాలనీకి మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతా..

ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ, ఆగస్టు 9 (నినాదం):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని 56వ డివిజన్ టీఎన్జీవో కాలనీ ప్రధాన ముఖ: ద్వార నిర్మాణ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదివారం కొబ్బరికాయకొట్టి పనులను ప్రారంభించారు. నగరంలోనే టీఎన్జీవో కాలనీకి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు, ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్,సీనియర్ నాయకులు కె ఆర్ కృష్ణమూర్తి,మర్రి ప్రభాకర్,మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత,యూత్ నాయకులు బూర్ల శ్రీను మరియు టీఎన్జీవో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాలైనా చెదరని స్నేహబంధం!

**ఒక్కచోట చేరిన జ్ఞాపకాలు..**
**వెల్లి విరిసిన ఆత్మీయత**




**మంచిర్యాల, ఆగస్టు 9 (నినాదం):** పాఠశాల చదువు ముగుస్తుంది.. జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక్కోదారిలో పయనిస్తారు. కానీ పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం, గురువులతో పెనవేసుకున్న అనుబంధం మాత్రం కాలంతో చెరిగిపోదని నస్పూర్‌లోని ఎస్ఆర్ఆర్ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. 2005 06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు. అప్పటి తరగతి గది, స్నేహితులతో కలిసి చేసిన అల్లరి, ఉపాధ్యాయుల మందలింపులు, పరీక్షల సమయం లో ఎదురైన అనుభవాలు, పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను ఒకరితో ఒకరు పంచు కుంటూ ఆనందంగా గడిపారు. జీవితంలో ఎంత ఎదిగినా.. పాఠశాల రోజుల జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమేనని ఈ కలయిక నిరూపించింది.

**గురువుల ఆశీస్సులు.. శిష్యుల ఆత్మీయత**

ఈ ఆత్మీయ సమ్మేళనానికి అప్పటి ఉపాధ్యాయులు మల్లయ్య, కృష్ణారెడ్డి, స్వరూప , వెంకట్ రాజాం తదితరులు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఇన్నేళ్ల తర్వాత కూడా తమను గుర్తు పెట్టుకుని ఆత్మీయంగా కలుసుకోవడం పట్ల గురువులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయాలు, వారి జీవిత ప్రస్థానం గురించి తెలుసుకుంటూ నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఒకే బెంచ్‌పై కూర్చున్న స్నేహితులు.. నేడు వేర్వేరు రంగాల్లో ఉన్నప్పటికీ మనసులు మాత్రం అదే పాఠశాల రోజుల దగ్గరే ఉన్నాయని భావోద్వేగంగా పంచుకున్నారు. జీవితంలో ఎన్నో బాధ్యతలు, ఎన్నో మార్పులు వచ్చినా.. పాఠశాల స్నేహం మాత్రం ఎప్పటికీ మనసులో నిలిచిపోతుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. గురువులు–శిష్యులు ఒకే వేదికపై నవ్వులు పంచుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపిన ఈ వేడుక ప్రతి ఒక్కరి మనసులో చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయింది.

# భక్తి.. బోనం.. బంధం!

**ఆదిపరాశక్తి ఆలయంలో ఘనంగా బోనాల జాతర**
**మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు**



**మంచిర్యాల, ఆగస్టు 9 (నినాదం):** భక్తి భావం వెల్లివిరిసింది.. సంప్రదాయ సంస్కృతి పరిమళించింది.. అమ్మవారి నామస్మరణతో నస్పూర్ మార్మోగింది. నస్పూర్‌లోని ఆదిపరాశక్తి ఆల యంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహిం చారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధు కర్ దంపతులు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం తో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంత రించుకున్నాయి. పోటెత్తిన భక్తజనం, కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. డప్పుల మోత, అమ్మ వారి నామస్మరణ, భక్తుల ఆలయ ప్రాంగణం మా ర్మోగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయానికి ప్రతీకగా బోనం**

బోనం సమర్పించడం కేవలం ఆచారం మాత్రమే కాకుండా తరతరాలుగా వస్తున్న విశ్వాసానికి, కుటుంబ క్షేమాన్ని కోరుకునే భక్తి భావానికి ప్రతీ కగా భక్తులు భావిస్తారు. ఆధునిక జీవనశైలి లోనూ యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది.

**మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు..**

బోనాల జాతర సందర్భంగా మేయర్ మధుకర్ దంపతులు ఆలయానికి చేరుకుని ఆదిపరాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. మేయర్ ఆధ్వర్యంలో జాతర సందర్భంగా భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పా ట్లు చేపట్టారు. భక్తుల రాకపోకలు, ఆలయ పరిస రాల్లో సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

## సుల్తానాబాద్‌లో సూపర్ స్టార్ మహేష్‌బాబు బర్త్‌డే వేడుకలు

**జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి సత్యనారాయణ**



**సుల్తానాబాద్, ఆగస్టు 09 (నినాదం):** సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు సుల్తా నాబాద్ పట్టణంలో అభిమానుల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు. జిల్లా కృష్ణ పుత్ర మహేష్ బాబు అధ్యక్షుడు ఎల్లంకి సత్యనారాయ ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహేష్ బా బు అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహేష్ బాబుకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమా నులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో జిల్లా మహేష్ బాబు యువసేన అధ్యక్షు డు కోట సురేందర్, వడ్లూరి శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మహేష్ బాబు సేవా స్ఫూర్తిని ఆదర్శం గా తీసుకుని అభిమానులు సామాజిక సేవా కా ర్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని నా యకులు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే రామారావు పటేల్‌ని సన్మానించిన గంగపుత్రులు



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 09 ( నినాదం):** లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో గంగా మాత ఆలయానికి ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం, పలు సమస్యలు ఉండడంతో సమస్యను పరిష్కరిం చినందుకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భైంసా లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆలయ ప్రహరీ గోడకు విధులు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు గంగారెడ్డి, పృథ్వీ పటేల్, వెంగల్ రావ్ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన రాముని పల్లి–కనుకుల..

**శ్రీరామ హృదయ కలశానికి ఘన స్వాగతం**
**భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన**



**సుల్తానాబాద్, ఆగస్టు9 (నినాదం):** పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చి న్న జీయర్ స్వామి వారి దివ్య సంకల్పంతో ము చ్చింతల్‌లోని శ్రీరామానుజ సహస్రాబ్ది సమతా వి గ్రహ క్షేత్రం నుంచి పంపి న శ్రీరామ హృదయకల శానికి సుల్తానాబాద్ మండలంలోని రాముని పల్లి, కనుకుల గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ఘన స్వాగతం లభించింది. రామునిపల్లిలోని సీతారామచంద్రస్వా మి ఆలయంలో కలశానికి ప్ర త్యేక పూజలు నిర్వ హించి, అనంతరం భక్తులు నగర సంకీర్తన చేపట్టా రు. శ్రీరామ నామ స్మరణ, భజనలు, భక్తిగీతాలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. క నుకులలోని ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వర్తించారు. అనంతరం కలశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లగా మహిళలు, భక్తులు ఐదు సార్లు "శ్రీరామ... శ్రీరామ..." అంటూ నామస్మరణ చేసి బియ్యం గింజలను కలశంలో సమర్పించారు. కుటుంబ క్షేమం, సమాజ శాంతి, ప్రజల సౌభాగ్యం, ప్రకృతి వైపరీత్యాల నివారణ కోసం ఈ కార్య క్ర మాన్ని చేపట్టినట్లు సదానందిని పది మండలాల కన్వీనర్ సాదుల సుగుణాకర్ తెలిపారు. భక్తులు సమర్పించిన బియ్యంతో కూడిన కలశాలతో చిన్న జీయర్ స్వామి వారు శ్రీరామచంద్రునికి అభిషేకం చేయను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాజ్ఞి కులు ప్రసాదాచార్యులు, అర్చకులు కాందూరి వా సు, సర్పంచులు సబ్బన్ని రాయమల్లు, అనసూ య, కర్రె కవిత, కుమార్, రమేష్, తిరుపతి రెడ్డి, గ రిగంటి కుమార్, జిల్లా ప్రతినిధులు జువ్వాడి భా స్కరరావు, సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో మ హిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొ న్నారు.

# ఆదివాసీ అభ్యున్నతికి అండగా ఉంటాం

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, ఆగస్టు9 (నినాదం):** ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివాసీలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఐబీ చౌరస్తా నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు సాగిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. సంప్రదాయ వేషధారణలు, నినాదాలతో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన దంతో నగరంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ సమాజ సంక్షేమం, అభ్యున్నతికి అండగా ఉంటామని తెలిపారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, కార్పొరేటర్లు, ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు





**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు9 ( నినాదం):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంద ర్భంగా పట్టణంలోని టిఎన్జీవో భవనంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయా లు ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వం, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసీ యువత విద్య, ఉపాధి, విభిన్న రంగాల్లో ముందుకు సాగేందుకు తగిన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ నిహారిక, నిర్మల్ గ్రామీణ మండల తహసిల్దార్ ప్రభాకర్, నాయకులు మంద మల్లేష్, నైతం భీమ్ రావు, తొడసం శంభు, తొడసం గోవర్ధన్, మునలి చిన్నయ్య, సాకి లక్ష్మణ్, సంచు శ్రీనివాస్, పెందోర్ మాధవ్ రావు, పి. శంకర్, సంఘపు నరసయ్య, ఈశ్వర్, సురేశ్, వివిధ సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వెల్లివిరియాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**
**మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత**
**గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ బోనాలు**



**సుల్తానాబాద్, ఆగస్టు 9 (నినాదం):** అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు వెల్లి విరియాలని పెద్దపల్లి జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత లు అమ్మవార్లను కోరారు. ఆషాఢ మాసాన్ని పురస్క రించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, గ్రామదేవత పోచమ్మ తల్లి బోనాల పండుగను స్థానిక గౌడ అడక్ కమిటీ ఆ ధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. మహిళలు సంప్రదాయ బద్ధంగా బోనా లను నెత్తిన ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించ దంతో ఆలయ పరిస రాలు భక్తి పారవశ్యంతో మా ర్మో గాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అ మ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజ లందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపం టలతో వర్ధిల్లాలని ఎల్లమ్మ–పోచమ్మ తల్లులను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తి, ఆధ్యాత్మి కత, సంప్రదాయాల మేళవింపుగా సాగి న ఈ వే డుకలు స్థానికంగా పండుగ వాతావ ణాన్ని నిం పాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ని ర్వాహకులు బోనాల వేడుకలను విజ యవంతంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో గౌడ అడక్ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, కరుణాక ర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తో పా టు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**కాగజ్ నగర్, ఆగస్టు9 (నినాదం) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాగజ్ నగర్ పట్టణంలో ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజన పెద్దలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని వారి హక్కులు చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరియు హక్కుల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ మహిళా నాయకురాలు హారిక పలువురు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, యోధులు, గిరిజన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంచిర్యాల ప్రజల గొంతుక.. మాకు రెండో పోలీస్ స్టేషన్ కావాలి!

**జనం పెరిగారు..నేరాలు పెరిగాయి పోలీస్ స్టేషన్ మాత్రం ఒక్కటే!**
**పోలీసులపై భారం తగ్గాలి..**
**ప్రజలకు భద్రత పెరగాలి**




**మంచిర్యాల, ఆగస్టు 9 (నినాదం):** మంచిర్యాల పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది. జనాభా పెరుగుతోంది.. కొత్త కాలనీలు వెలుస్తున్నాయి.. వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటు న్నాయి.. ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. పట్టణ శివారు ప్రాంతాలు కూడా క్రమంగా ప్రధాన పట్ట ణంలో కలిసిపోతున్నాయి. ఇంతటి విస్తరణకు అనుగుణంగా మౌలిక వసతులు పెరుగుతున్నప్పటికీ పోలీసింగ్ వ్యవస్థ మాత్రం అదే స్థాయిలో ఉండటంపై ప్రజల్లో చర్చ మొదలైంది. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న భౌగోళిక పరిధి, నిత్యం ఎదురయ్యే ట్రాఫిక్, శాంతిభద్ర తల సమస్యలు, వివిధ రకాల ఫిర్యాదులతో పోలీసులపై పని భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనే డిమాండ్ బలపడుతోంది.

**ఒక్క స్టేషన్‌పై పెరుగుతున్న భారం..**

మంచిర్యాల పట్టణ పరిధి పెరుగుతున్న కొద్దీ పోలీసుల బాధ్యతలు కూడా విస్తరిస్తున్నాయి. ఒకవైపు శాంతిభద్రతల పరిరక్షణ, మరోవైపు నేరాల నియంత్రణ, రాత్రి గస్తీ, ట్రాఫిక్ నియంత్రణ, వివిధ కార్యక్రమాలకు బందోబస్తు, కేసుల దర్యాప్తు, కోర్టు వ్యవహారాలు, ఫిర్యాదుల స్వీకరణ.. ఇలా పోలీసులకు అనేక రకాల విధులు ఉన్నాయి. ఒక్క పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఈ బాధ్యతలను నిర్వహించాల్సి రావడం వల్ల సిబ్బం దిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో దూర ప్రాం తాలకు పోలీసులు చేరుకోవడానికి కూడా సమ యం పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో స్పంద న సమయం మరింత కీలకంగా మారుతుంది.

**పట్టణ విస్తరణకు తగ్గట్టుగా పోలీసింగ్ అవసరం**

మంచిర్యాల ఇప్పుడు కేవలం పాత పట్టణ ప్రాంతానికే పరిమితమైన నగరం కాదు. కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయా లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రధాన రహ దారుల వెంట అభివృద్ధి చెందుతున్న ప్రాంతా లతో పట్టణ పరిధి విస్తరిస్తోంది. పట్టణ విస్తరణ కు అనుగుణంగా మున్సిపల్ సేవలు, రహదా రులు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు పెంచుతున్నట్లే శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వ్యవస్థను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

**నేరాల నియంత్రణకు దగ్గరలోనే పోలీస్ స్టేషన్**

ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరగాలంటే పోలీస్ వ్యవస్థ అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించగలగడం, ఫిర్యాదులను వేగంగా నమోదు చేయడం, సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాల్లో స్థానికంగా పోలీస్ స్టేషన్ ఉండటం ఎంతో ఉపయోగకరం.

**రెండో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే..**

ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్‌పై పని భారం కొంత మేర తగ్గడంతో పాటు కొత్త స్టేషన్ పరిధిలోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది.

**మహిళలు, వృద్ధులు, పిల్లలకు మరింత భద్రత**

పట్టణంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు, ఒంటరిగా నివసించే కుటుంబాల భద్రత కూడా ముఖ్యమైన అంశం. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాలు, శివారు కాలనీలు, ప్రధాన రహదారుల నుంచి దూరంగా ఉన్న ప్రాంతాల్లో పోలీసుల గస్తీ పెరగాల్సిన అవసరం ఉంది. రెండో పోలీస్ స్టేషన్‌తో పాటు తగినంత సిబ్బంది, పెట్రోలింగ్ వాహనాలు, రాత్రి గస్తీ బృందాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు భద్రతా భావన మరింత పెరుగుతుంది.

**ట్రాఫిక్ సమస్యకూ ఉపశమనం**

మంచిర్యాల పట్టణంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ట్రాఫిక్ సమస్య కూడా ప్రధానంగా మారుతోంది. ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యాసంస్థల పరిసరాల్లో రద్దీ పెరుగుతోంది. ట్రాఫిక్ నియం త్రణతో పాటు శాంతిభద్రతల విధులు కూడా పోలీసులకే ఉండటంతో

**సిబ్బందిపై అదనపు భారం పడుతోంది..**

పోలీస్‌స్టేషన్ల విభజన జరిగితే లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఏర్పడుతుంది.

**అత్యవసర స్పందనలో వేగం అవసరం**

ఘటన జరిగిన తర్వాత పోలీసులు ఎంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుంటారన్నది కీలకం. ప్రమాదాలు, గొడవలు, దొంగతనాలు, మహిళల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం విలువైనదే. పట్టణాన్ని భౌగోళికంగా రెండు ప్రధాన పోలీస్‌స్టేషన్ పరిధులుగా విభజిస్తే సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాలపై మరింత అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుంది. దీంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం కూడా సులభమవుతుంది.

**సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గాలి**

పోలీసులపై పని భారం పెరగడం అనేది ప్రజల భద్రతతో నేరుగా ముడిపడి ఉన్న అంశం. ఎక్కువ పరిధి.. ఎక్కువ కేసులు.. ఎక్కువ బందోబస్తు.. పరిమిత సిబ్బంది ఉంటే ప్రతి అంశంపై సమాన స్థాయిలో దృష్టి పెట్టడం కష్టమవుతుంది. రెండో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసి అవసరమైన స్థాయిలో సిబ్బందిని నియమిస్తే ప్రస్తుతం ఉన్న పోలీసులకు కూడా కొంత ఉపశమనం లభిస్తుంది. కేసుల దర్యాప్తు, బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో నాణ్యత పెరిగే అవకాశం ఉంటుంది.

**కేవలం స్టేషన్ కాదు.. పూర్తి స్థాయి పోలీసింగ్ కావాలి..**

రెండో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ కేవలం కొత్త భవనం నిర్మించడానికే పరిమితం కాకూడదు. కొత్త స్టేషన్‌కు తగినంత మంది సిబ్బంది, అధికారులు, వాహనాలు, సాంకేతిక పరికరాలు, సీసీ కెమెరాల అనుసంధానం, మహిళా పోలీస్ సిబ్బంది, రాత్రి పెట్రోలింగ్ బృందాలు కూడా అందుబాటులో ఉండాలి. అప్పుడే రెండో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది.

**ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి..**

మంచిర్యాల పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉంది. జనాభా, పట్టణ విస్తీర్ణం, నేరాల స్వరూపం, ట్రాఫిక్ రద్దీ, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలు, పోలీస్‌స్టేషన్‌కు ఉన్న దూరం తదితర అంశాల ఆధారంగా సమగ్ర అధ్యయనం చేయాలి. అవసరం ఉన్నట్లు తేలితే మంచిర్యాల పట్టణానికి రెండో పోలీస్‌స్టేషన్ మంజూరు చేసి, తగిన సిబ్బందిని నియమించాలి అన్నది ప్రజల అభిప్రాయం.

# మాదిగ జాతిని కించపరిచిన మాజీ ఏఎంసి ఛైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్**



**కాగజ్‌నగర్, ఆగస్టు 9 (నినాదం ):** మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ ఏఎంసీ ఛైర్మన్ గార వేణు మల్లేష్ యాదవ్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రోజున కాగజ్‌నగర్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి ఎమ్మార్పీఎస్ బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ (ఆగస్టు 7) శుక్రవారం రోజున మాజీ ఏఎంసీ ఛైర్మన్ గార వేణు మల్లేష్ యాదవ్ తన మిత్రునితో ఫోన్ సంభాషణలో మాట్లాడుతూ మాదిగలు మనకు ఓట్లు వేయలేదు, వాళ్ళు ఏం చేసుకుంటారో చేసుకోని అంటూ మాదిగ జాతిని సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు మాదిగ వర్గం ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, తక్షణమే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నిట్టూరి శ్రీశైలం మాదిగ, సిర్పూ ర్ తాలూకా ఇంచార్జ్ నక్క విజయ్ మాదిగ కాగజ్‌నగర్ మండల ఇంచార్జ్ పిట్టల సత్యనారాయణ మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి రవీందర్ మాదిగ, సిర్పూర్ మండల ఇంచార్జ్ జిల్లపల్లి మహేష్‌మాదిగ, దహేగాం మండల ఇంచార్జ్ పెంటపర్తి మధుకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 9 (నినాదం):** రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలో కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి వరుణ యాగం ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలుత బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ ను పరిశీలించారు. అనంతరం విజయ విహార్ వెనుక వైపున కృష్ణ నది ఒడ్డున ఏర్పాటు చేసిన వరుణ యాగం యాగశాల, హోమ గుండాలు, వరుణ యాగం నిర్వహించేందుకు హాజరవుతున్న 108 మంది రుత్వికులకు అవసరమైన ఆసనాలు, యాగాన్ని నిర్వహించేం దుకు అవసరమైన సామాగ్రి ,పగోడాలు , బ్యారికేడ్ బందోబస్తు, ఎల్ఈడి స్క్రీన్లు ,పబ్లిక్ అడ్రస్ సిస్టం అన్నింటిని పరిశీలించారు. యాగం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వరుణ యాగాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాగం సోమవారం తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు ప్రారంభమవుతుందని, సాయంత్రం 3 గంటల 20 నిమిషాలకు పూర్తి కానుందని చెప్పారు. వరుణ యాగం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మాత్రులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లతో పాటు, బందోబస్తు, అన్ని శాఖల ద్వారా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వరుణ యాగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రజలు వరుణ యాగాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఏర్పాటు చేశామని, అంతేకాక విజయ విహార్ ఆవరణలోనే ప్రవచనాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడిం చారు . వరుణ యాగం ఏర్పాట్లను నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీయడమే కాకుండా, ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను చేశారు. వారి వెంట రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హను మంతరావు,స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి ,రెవెన్యూ ,పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు

**హైదరాబాద్,ఆగస్టు 9 (నినాదం):**
భాగ్యానగర్ బోనాల సందర్భంగా తెలం గాణ గనుల, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, ఆయన భార్య సరోజిని దేవితో కలిసి శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరపున ఈ దంపతులు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ భార్యతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అధ్యక్షుడు అడార్ల మహేష్ వారికి ఘన స్వాగతం పలికి, సంప్రదాయ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కౌడి సురేందర్, దొంకి యాదగిరి, జల్లం చిరంజీవి, పి. ఎమ్మాన్యు యేల్, ఎమ్. బ్రహ్మా నందం, కె. దేవేందర్, ఎమ్. కుమార్, ఎ. దయానంద్, అడార్ల రాజ్ కుమార్, ఎస్. శివ కుమార్, ఎల్. రమేష్, పి. రవీందర్ పాల్గొన్నారు.






NINADAM CINEMA



## సంక్రాంతికి రాబోతున్న 'సంబరాల ఏటిగట్టు'..

### నిర్మాతకు కలిసిరానున్న ఆ డేట్!



మెగా హీరో సాయి ధరమ్ తేజ్ 'సంబరాల ఏటిగట్టు' చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నాడు. 'హనుమాన్' లాంటి బ్లాక్ బస్టర్ సినిమాతో ఇండియాన్ షేక్ చేసిన ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్ షె ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విజువల్ వండర్‌గా రాబోతున్న ఈ సినిమాలో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకోంటున్న ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ అప్డేట్ నెట్టింట దర్శనమిచ్చింది. సంబరాల ఏటిగట్టు చిత్రాన్ని 2027 సంక్రాంతి పండుగ కానుకగా విడుదల చేసేందుకు జనవరి 12వ తేదీని పరిశీలిస్తున్నారని ఫిలిమ్ వర్గాల నుంచి వార్తలు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తి కావస్తున్నట్లు తెలుస్తుండగా.. సంక్రాంతికే రిలీజ్ చేయాలని గట్టి ప్లాన్‌లో ఉన్నారట. అంతే కాకుండా.. 2024 సంక్రాంతికి చిత్రం కూడా జనవరి 12నే విడుదలైంది.. కాబట్టి నిరంజన్‌రెడ్డి నిర్మాణ సంస్థకు ఇది ఒక ప్రత్యేకమైన తేదీ కాబోతుందని ఈ డేట్‌నే ఫిక్స్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. మరి వైరల్ అవుతున్న ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తెలియాలంటే అఫీషియల్ అప్డేట్ వచ్చే వరకు వేచి చూడాల్సి ఉంది.

## 'స్లమ్ డాగ్'లో గౌరీ హెగ్డేగా టబు..

### గ్లింప్స్ అప్డేట్ ఇచ్చిన డైరెక్టర్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'స్లమ్ డాగ్'. ఇది '33 టెంపుల్ రోడ్' అనే ట్యాగ్‌లైన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను 'పూరి కనెక్ట్స్' బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ కలిసి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వీరితో పాటు జేబీ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై జేబీ నారాయణ రావు కూడా ఈ నిర్మాణంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా టబు పాత్రను పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నాడు పూరి. ఈ మేరకు 'స్లమ్‌డాగ్–33 టెంపుల్ నుండి టబుని 'గౌరీ హెగ్డే'గా పరిచయం చేస్తున్నాము.. ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు ఒక ప్రత్యేక గ్లింప్స్ రాబోతున్నది' అని తెలిపారు.

## అలాంటి వ్యక్తిని ఇండస్ట్రీలో చూడలేదు..

### యశ్‌పై నయనతార కామెంట్స్



ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ విషయాల్లో 'టాక్సిక్' ట్రైలర్ ఒకటి. యశ్ ప్రధాన పాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఆగస్టు 26న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ప్రజెంట్ అత్యధిక వ్యూస్‌తో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తాజాగా ఏర్పాటు చేసిన ఈ ట్రైలర్ ఈవెంట్‌లో యశ్‌పై ప్రశంసలు కురిపించింది నయనతార. 'యశ్ అంతటి కష్టపడే తత్వం ఉన్న నటుడిని నేను ఎప్పుడూ చూడలేదు. టాక్సిక్ షూటింగ్ సెట్‌లో ఆయన పనితీరు చూసి ప్రతిరోజూ ఆశ్చర్యపోయేదాన్ని. ఆయన తన జీవితంలో నాలుగైదు ఏళ్లను దీనికోసం కేటాయించారు. కుటుంబం, పిల్లలతో గడిపే సమయాన్ని కూడా త్యాగం చేసి, కేవలం పనిపైనే దృష్టి పెట్టారు. ఒక నటుడు దర్శకుడి పట్ల ఇంత శ్రద్ధ వహించడం నేనెప్పుడూ చూడలేదు. నటుడిగా, నిర్మాతగా మరియు ఒక వ్యక్తిగా ఆయన పట్ల నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. అందుకే కేవలం ఆయన పిలిచారు అనే నేను ఈ ప్రచార కార్యక్రమాని హాజరయ్యాను' అంటూ యశ్ నటనపై, ఆయన డెడికేషన్‌పై ప్రశంసలు కురిపించింది నయన్. కాగా.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం ఆగస్టు 26న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ ,ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది.

## హన్సిక రాకతో కొత్త అధ్యాయం మొదలు..

### హారర్ థ్రిల్లర్ 'కపాలి' సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల

ఒకప్పుడు తన అందం, నటనతో దక్షిణాది సినీ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ప్రముఖ హీరోయిన్ హన్సిక మోత్వాని, ప్రస్తుతం తన సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా స్పీడ్‌గా దూసుకుపోతున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ భాషల్లో వరుస ఆఫర్లు దక్కించుకుంటూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం ఆమె గాంధారి, మ్యాన్, పారాడాక్స్, లవ్ ఎఫైర్ సినిమాల షూటింగ్‌లలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే.. తాజాగా తెలుగు చిత్ర పరిశ్రమలో ఆమె మరొక బంపర్ ఆఫర్‌ను దక్కించుకోవడం విశేషం. నారా రోహిత్ హీరోగా అత్యంత ఆసక్తికరంగా రూపుదిద్దుకుంటున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ సినిమా 'కపాలి'. ఈ చిత్రంలో హన్సిక హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఈ రోజు హన్సిక పుట్టినరోజు సందర్భంగా మూవీ మేకర్స్ ఆమెకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలుపుతూ సోషల్ మీడియాలో ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. "హన్సిక రాకతో కపాలి సినిమా ప్రపంచంలో ఒక కొత్త అధ్యాయం మొదలవుతోంది. ఎప్పుడూ ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపించే హన్సిక గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మీకు మరింత అద్భుతంగా సాగాలని, మీ ప్రతిభ, నటనతో మరెన్నో గొప్ప విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము" అనే క్యాప్షన్‌ను చిత్రబృందం జత చేసింది. కాగా.. ఈ చిత్రానికి ప్రతిభావంతుడైన రామ్ గన్ని దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ కృష్ణ లింగమనేని సమర్పణలో, సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ కళ్యాణ చక్రవర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'రాకా' షూటింగ్ అప్డేట్ ఇచ్చిన అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రం 'రాకా'. భారీ అంచనాలు, అత్యంత భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుకుంటున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తోంది. అంతేకాకుండా ఈ సినిమాలో కీలక పాత్రలలో రష్మిక మందన్న, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ కూడా నటించబోతున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం ఈ భారీ చిత్రానికి సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు అత్యంత శరవేగంగా జరుగుతున్నాయి. అయితే అంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ తాజాగా విశాఖపట్నంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏఏఏ సినిమాస్ థియేటర్‌ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఐకాన్ స్టార్.. తనను చూడటానికి వచ్చిన అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'రాకా' మూవీకి సంబంధించిన లేటెస్ట్ షూటింగ్ అప్‌డేట్‌ను స్వయంగా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కీలక సన్నివేశాల చిత్రీకరణ ముంబై నగరంలో శరవేగంగా జరుగుతోందని అల్లు అర్జున్ తెలిపారు. ముంబైలో షూటింగ్ పనులు చాలా రద్దీగా జరుగుతున్నప్పటికీ, కేవలం విశాఖపట్నంలోని తన అభిమానులను కలుసుకోవాలనే ఆరాటంతోనే ఈ ఒక్కరోజు పనికి బ్రేక్ తీసుకుని ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చానని వెల్లడించారు. ఈ థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన వెంటనే మళ్లీ రేపటి నుంచే ముంబైలో జరిగే తదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో క్రమం తప్పకుండా పాల్గొంటానని స్పష్టం చేశారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్వయంగా 'రాకా' మూవీ అప్‌డేట్ ఇవ్వడంతో బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787